TGTEL/25/A4111

# మంచితనం
దినపత్రిక

జర్నలిస్ట్

MANCHITANAM JOURNALIST DAILY

www.manchithanam.in

మంగళవారం, జనవరి 20 2026, సంపుటి : 02 సంచిక : 177 - పేజీలు - 8 వెల : 5 రూ/..






# వీలైనంత త్వరగా మున్సిపల్ ఎన్నికలు

## - రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయాలు ఇవే

**హైదరాబాద్:** వచ్చే సంవత్సరం జులై 23 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం ఇప్పటి నుంచే ప్రణాళికలను రూపొందించాలని అధికారులను క్యాబినెట్? ఆదేశించింది. బాసర నుంచి భద్రాచలం వరకు రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రధాన ఆలయాలు, పురాతన ఆలయాలు, ఎకో టూరిజం పనుల అభివృద్ధికి సంబంధించి త్వరలో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటవుతుందని తెలిపింది. బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సర్క్యూట్?ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి. దేవాదాయ, రెవెన్యూ, అటవీ, పర్యాటక, పురావస్తు శాఖలు సంయుక్తంగా మార్చి 31 నాటికి సమగ్ర నివేదికను రూపొందించాలని అధికారులకు మంత్రివర్గం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.మారుమూల గిరిజన ప్రాంతంలో : సమ్మక్క, సారలమ్మ మహా జాతర నేపథ్యంలో ములుగు జిల్లా మేడారంలోని హరిత హోటల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం రాష్ట్ర మంత్రివర్గం సమావేశమైంది. హైదరాబాద్ వెలుపల అందులో మారుమూల గిరిజన ప్రాంతంలో రాష్ట్ర క్యాబినెట్ భేటీ కావడం ఇదే మొదటిసారి. కాగా సుమారు 2 గంటల పాటు ఈ సమావేశం కొనసాగింది. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొనడానికి ఇప్పటికే ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెళ్లడంతో క్యాబినెట్ భేటీలో పాల్గొనలేదు.ఎన్నడూ జరగని



విధంగా : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు సహా ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం సమావేశ మందిరంలో ఎంపీ బలరాం నాయక్?తో కలిసి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క క్యాబినెట్? నిర్ణయాలను వివరించారు. నాటి ఉమ్మడి ఏపీలో కానీ, ప్రత్యేత తెలంగాణలో కానీ జరగని విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో 27వ క్యాబినెట్ సమావేశాన్ని గిరిజనులు, ఆదివాసీల ఆరాధ్య దైవమైన సమ్మక్క, సారలమ్మ కొలువుదీరిన మేడారం పుణ్యక్షేత్రంలో నిర్వహించుకున్నామని చెప్పారు. ఇందులో పలు కీలక నిర్ణయాలను మంత్రివర్గం ఆమోదించింది. పునరుద్ధరించిన మేడారం క్షేత్రాన్ని సోమవారం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, సహచర మంత్రుల సమక్షంలో ప్రారంభించారు.మంత్రి మండలిలో చర్చించిన ప్రధన అంశాలివీ :వీలైనంత త్వరగా మున్సిపల్ ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరిలో రంజాన్, శివరాత్రి పండుగలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ ఇబ్బందులు లేకుండా షెడ్యూల్ రూపొందించుకోవాలని మంత్రి వర్గం అధికారులకు సూచించింది.హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్ -1 ప్రాజెక్ట్‌ను ఎలచవతీతీచండ్?టీ నుంచి స్వాధీనం చేసుకునేందుకు సంబంధించి ఇంతవరకు జరిగిన పురోగతిని మంత్రివర్గం సమీక్షించింది. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించింది. మెట్రో ఫేజ్-2ఎ లోని నాలుగు కారిడార్లు, ఫేజ్-2బి లోని మూడు కారిడార్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నాయి. ఈ లోపు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయం తీసుకుంది. రూ.2,787 కోట్ల అంచనా వ్యయంతో భూ సేకరణ ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించింది. చర్యలు చేపట్టాలని ఆదేశించింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు 14 ప్రాంతాల్లో భూములు కేటాయింపు. హైదరాబాద్ సమీపంలోని అబ్దుల్లాపూ ర్‌మెట్ మండలంలో ఎకో టౌన్ అభివృద్ధి కోసం టీజీఐఐసీకి 494 ఎకరాల భూమిని కేటాయించేందుకు క్యాబినెట్ అనుమతి ఇచ్చింది.

## కాళేశ్వరం పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై
# విచారణ వాయిదా



**హైదరాబాద్, జనవరి 19:** కాళేశ్వరం పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కాళేశ్వరంలో జరిగిన అక్రమాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును సవాలు చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ చీఫ్ సెక్రటరీ ఎస్?కె జోషి, సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై సోమవారం హైకోర్టు విచారణ జరిపింది. కేసీఆర్, హరీష్ రావ్ తరపున సుప్రీం కోర్టు సీనియర్ కౌన్సిల్ సుందరం వాదనలు వినిపించారు.ఈ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కౌంటర్ దాఖలు చేసింది. ప్రభుత్వ కౌంటర్?కు పిటిషనర్లు రిప్లై ఫైల్ చేశారు. రిప్లైకు ప్రభుత్వం రిటన్ సబ్మిషన్ ఇచ్చేందుకు సమయం కావాలని హైకోర్టును అడ్వకేట్ జనరల్ కోరారు. ఫిబ్రవరి 20లోపు లిఖితపూర్వకమైన సబ్మిషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు.. తదుపరి విచారణను ఫిబ్రవరి 25కు వాయిదా వేసింది. అప్పటి వరకు పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు స్పష్టం చేసింది.

# మున్సిపల్ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులు

**హైదరాబాద్, జనవరి 19:**

తెలంగాణలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ ఎన్నికలకు ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులను నియమిస్తూ కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్ వారీగా ఆయా మంత్రులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించింది. 15 నియోజకవర్గాలకు గానూ 15 మంది మంత్రులు ఇన్‌ఛార్జ్‌లుగా బాధ్యతలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికలుజరగనున్నాయి. సంబంధిత రిజర్వేషన్లు ఇప్పటికే ఖరారయ్యా యి. త్వరలో నోటిఫికేషన్ వెలువడే అవకాశ ముంది. ఫిబ్రవరి మొదటి లేదా రెండో వారంలో ఎన్నికలు జరగనున్నట్లు సమాచారం.మున్సిపల్ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రు లు:ఆదిలాబాద్ - ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిమల్కాజిగిరి - కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిచేవెళ్ల - దుద్దిళ్ల శ్రీధర్ బాబుకరీంనగర్ - తుమ్మల నాగేశ్వరరావుఖమ్మం - కొండా సురేఖ




మహబూబాబాద్ - పొన్నం ప్రభాకర్
మహబూబ్‌నగర్ - దామోదర రాజనరసింహ
జహీరాబాద్ - అజారుద్దీన్
మెదక్ - వివేక్ వెంకటస్వామి
నాగర్‌కర్నూల్ - వాకిటి శ్రీహరి
నల్గొండ - అడ్లూరి లక్ష్మణ్ కుమార్
భువనగిరి - సీతక్క
నిజామాబాద్ - ఉత్తమ్ కుమార్ రెడ్డి
వరంగల్ - పొంగులేటి శ్రీనివాసరెడ్డి
పెద్దపల్లి - జూపల్లి కృష్ణారావు

## ఖమ్మం జిల్లాలో అదనంగా లక్ష ఎకరాలకు సాగునీరు

**ఖమ్మం జిల్లా:** డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటించారు. కోడుమూరు వందనం ఎత్తిపోతల పథకం రెండో దశకు ఆయన శంకు స్థాపన చేశారు. ఈ ప్రాంతానికి నీరు అందిం చేలా మాట ఇచ్చామని, దాని కోసం దగ్గరుండి మొదటి దశ పనులను పూర్తిచేసామని భట్టి విక్రమార్క తెలిపారు. రెండో దశలో మరో 2,500 ఎకరాలకు నీరు అందించే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకున్నట్లు చెప్పారు.రైతులకు ఉచిత కరెంట్ అందిస్తున్నామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షలకు పైగా ఇళ్లను ఒకేసారి మంజూరు చేశామని తెలిపారు. ప్రతి వారం బిల్లులను చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు. ఖమ్మం జిల్లాలో అదనంగా లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు.

## ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు బీజేపీ పిటిషన్‌పై
# సుప్రీం కోర్టులో కీలక పరిణామం



**న్యూఢిల్లీ, జనవరి 19:** తెలంగాణలో బీఆరస్ పార్టీ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీం కోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సుప్రీం ధర్మాసనం మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో రాష్ట్ర బీజేపీ సుప్రీం న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. జస్టిస్ సంజయ్ కరోల్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. గతంలో పెండింగ్?లో ఉన్న కేసుతో బీజేపీ పిటిషన్‌ను కూడా జత చేసిన ధర్మాసనం.. తదుపరి విచారణను ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది.సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం.. మూడు నెలల్లోపు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించినప్పటికీ.. ఆ ఆదేశాలను అమలు చేయలేదని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టాలని కోరుతూ తెలంగాణ బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇటీవల మీడియాతో మాట్లాడుతూ.. తాను ఇంకా కాంగ్రెస్‌లోనే ఉన్నానని చెప్పిన కామెంట్లనూ ఈ పిటిషన్?లో పొందుపరిచారు. గత నవంబర్‌లోనే స్పీకర్‌కు సుప్రీం కోర్టు కంటెంప్ట్ నోటీసు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు బీజేపీ పిటిషన్?ను జతచేసి మరోసారి నోటీసులు జారీ చేయడంతో ఈ కేసు మరింత హాట్ టాపిక్‌గా మారింది.

# మేడారంలో వనదేవతలకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల మొక్కులు

**- ఆలయ గద్దెల ప్రారంభం**



**ములుగు జిల్లా :**తెలంగాణలోని ములుగు జిల్లా మేడారంలోని సమ్మక్క, సారలమ్మ మహాజాతరను పురస్కరించుకొని పునరుద్ధరిం చిన ఆలయ గద్దెలను సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఘనంగా ప్రారంభించారు. ఈ నెల 28 నుంచి నాలుగు రోజుల పాటు మహా జాతర జరుగనుండగా, సోమవారం (జనవరి 19) గద్దెల పైలాన్‌ను సీఎం ప్రారంభించారు.2026: ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు, వారి మనమడి రియాన్ష్‌తో కలిసి వనదేవతలకు తొలి మొక్కు చెల్లించుకున్నారు. సమ్మక్క, సారలమ్మకు మనమడితో కలిసి రేవంత్‌రెడ్డి 68 కిలోల బెల్లాన్ని తులాభారంతో న దేవతలకు సమర్పించారు. ఈ పూజల్లో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, ఉన్నతాధి కారులు పాల్గొన్నారు.2026: వనదేవతలకు మొక్కులు తీర్చుకున్న అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి కొన్ని భావోద్వేగా వ్యాఖ్యలు చేశారు. తన మరణం తర్వాత కూడా మేడారంలో చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు గుర్తుండిపోతాయే ఘట్టమని భావోద్వేగంతో చెప్పారు. ప్రతి ఒక్కరికీ తన మరణానంతరం ఏమైనా గుర్తింపునిచ్చే పనిచేశానా అని వెనక్కి తిరిగి చూసుకుంటే.. ఎక్కువ మంది జీవితాల్లో శూన్యం కనిపిస్తుందని, రోజైనా మరణమంటూ వస్తే ఒక అద్భుతమైన చారిత్రక కట్టడాలను సమాజానికి అందించాననే సంతృప్తి మిగులుతుందని చెప్పారు.


# తెలంగాణ చేనేతలపై కేంద్రానిది రాజకీయ కక్ష

**సిరిసిల్ల :** సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం , వివక్షాపూరిత వైఖరిపై వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె. తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్?కు లేఖ రాశారు.సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, గత పదేళ్లుగా తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని గుర్తు చేశారు. గతంలో మంత్రిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా,



సిరిసిల్లా శాసన సభ్యుడిగా పూర్వపు టెక్స్ టైల్ శాఖా మంత్రులకు రాసిన అనేక లేఖలు, అనేక వ్యక్తిగత సమావే శాలు , అధికారిక విజ్ఞప్తులు ఇప్పటివరకు కేంద్రం నుండి ఎటువంటి సానుకూల నిర్ణయానికి నోచుకోకపోవడం అన్యాయమన్నారు.కేంద్రం వివక్ష..మంత్రులు ఉత్సవ విగ్రహాలుఅరుణ్ జైట్లీ , స్మృతి ఇరానీ మొదలుకొని నేటి మంత్రి వరకు ప్రతి ఒక్కరినీ బతిమిలాడాం. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, కేంద్ర కేంద్రం వివక్షకేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు. సీపీసీడీఎస్ నిబంధనల ప్రకారం సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బృందాలే ధ్రువీకరించినా, ఫైళ్లను పక్కన పెట్టడం వెనుక ఉన్న మర్మమేమిటి? అని ప్రశ్నించారు.తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని ప్రశ్నించారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు. తెలంగాణ అభివృద్ధిని, ముఖ్యంగా ఇక్కడి నేతన్నల పట్ల కేంద్రం చూపుతున్న వివక్ష అని కేటీఆర్ ధ్వజమెత్తారు.సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయలాంటిదని పేర్కొన్నారు. సిరిసిల్ల లో 30 వేలకు పైగా పవర్ లూమ్స్ కలిగి ఉండి, వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్ల కంటే తక్కువ సామర్థ్యం, తక్కువ కార్మిక శక్తి ఉన్న ఇతర రాష్ట్రాలలోని ప్రాంతాలకు మెగా క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్రం, అన్ని అర్హతలు ఉన్న సిరిసిల్లను పక్కన పెట్టడం ప్రాంతీయ వివక్షకు పరాకాష్ట అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మెగా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు, నిరంతర విద్యుత్, నీరు, సింగిల్ విండో అనుమతులు , రాష్ట్ర స్థాయి ప్రోత్సాహకాలు..

## మీ ఖాకీ బుక్ కాకి ఎత్తుకుపోయిందా
# డీజీపీపై హరీశ్‌రావు ఫైర్



**హైదరాబాద్ :** కాంగ్రెస్ నాయకుల అరాచకాలపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై మాజీ మంత్రి, బీఆరస్ సీనియర్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్?లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. వ్యాపారులను తుపాకులతో బెదిరించి, కమీషన్లు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కుమార్తె చెప్పిందని గుర్తుచేశారు. సీఎం సన్నిహితుడు రోహిన్ రెడ్డి బెదిరించాడని మంత్రి కుమార్తె చెప్పిందని తెలిపారు.అలంపూర్?లో రేవంత్ రెడ్డి సన్నిహితుడు, ఏఐసీసీ నేత ఎమ్మెల్యే సంపత్ కుమార్ రూ.8 కోట్లు కావాలని కాంట్రాక్టర్లను బెదిరించాడని తెలిపారు. ఈ ఘటనపై స్వయంగా కాంట్రాక్టరే వచ్చి ఫిర్యాదు చేశాడని.. అయినా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. దీనిపై సిట్ ఏది అని నిలదీశారు. జర్నలిస్టులను వేధించడానికి సిట్‌లు, బీఆరచవతీతీచస్ పార్టీ నాయకులను వేధించడానికి సిట్?లు, కమీషన్లు ఏర్పాటు చేస్తున్నారని.. మరి సంపత్ మీద సిట్ ఉండదా అని హరీశ్?రావు ప్రశ్నించారు. ఖాకీ బుక్ అందరికీ సమానమే అని నీతులు చెప్పారు కదా.. ఇప్పుడు ఏమైందని డీజీపీ శివధర్ రెడ్డిని ప్రశ్నించారు. మీ ఖాకీ బుక్?ను కాకి ఎత్తుకుపోయిందా అని ఎద్దేవా చేశారు. జర్నలిస్టులను బెదిరించిన సీపీ సజ్జనార్ రూల్ బుక్ ఏమైందని ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వచ్చిందని చెబుతున్నారని హరీశ్‌రావు అన్నారు. రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వస్తే ముఖ్యమంత్రిగా ఫెయిల్ అయినట్లే కదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి తెలియకుండా సిట్ ఎలా వస్తుందని నిలదీశారు. రాష్ట్ర అడ్మినిస్ట్రేటర్ అయిన సీఎం ఏం చేస్తున్నాడని అడిగారు.

మంగళవారం,
జనవరి 20 2026

TGTEL/25/A4111
మంచితనం దినపత్రిక
జర్నలిస్ట్
MANCHITANAM JOURNALIST DAILY



# తండ్లాడి తండ్లాడి



తుప్పురు తుప్పురుగా సురువైన వాన.. ముసురువట్టి నిలవడి కురుస్తంది. వాడకట్టోళ్లంతా ఒకలెనుక ఒకలు.. రాజీరు ఇంటికచ్చి, జరిగిన విషయం అడిగి తెలుసుకుని బాధ పడ్తంౘు. ఒకామె అక్కడికి వచ్చుడుతోనే ఏడుపందుకున్నది. అది సూచిన బొందయ్య..“నీ ఏడ్చుడు సల్లగుండ. కాసేపు సైసరాదవ్వా!లోపలున్న ముసలాయన ఇంటే గుండె పల్గుతడు” అనంగనే..ఆమె దబ్బున కొంగును నోటికి అడ్డం పెట్టుకుని, నసుగుతున్నట్టుగా కాసేపు అట్లనే ఏడ్చి ఊకున్నది.“అందరినుండ్రి. ఏడ్చుడు తూడ్చుడు కథ ఇప్పుడే మొదలువెట్టకుండ్రి. ముసలాయన పాణం అసలే బాగలేదు. అయిందేదో అయిపోయింది. ఉన్నొక్కన్ని నాలుగు రోజులు బతికిచ్చుకోవాల్నంటే మీ ఎగపోతను జరంతసేపు ఆపుకోండ్రి” అని, అక్కడున్నోళ్లందరిని బతిమాలినట్టుగ చెప్పిండు. బొందయ్య చెప్పింది విన్న అందరూ సప్పుడుజెయ్యకుంట గమ్మునైపోయిండ్రు. ఇంతల ఛత్రీ నెత్తిన పెట్టుకుని పందిట్లకచ్చిన సామేలు, దాన్ని మడిచి ఓ మూలకువెట్టి..“ఈ వాన పాడుగాను! కొడితే లగాంచి దంచి కొట్టిందిగాదు, ల్యాకపోతే పురాంగ ఊకున్నదిగాదు, పండ్లపుల్ల నమిలెటోడు తుప్పతుప్ప ఊంచినట్లు ఏం తుప్పురు వానిది. ఏ పని చేసుకోనియ్యకుండా ముసురు ఇట్ల తగులుకున్నదేంరా! పురాంగ చీకటాయె. పోయినోళ్ల జాడేమైనా తెల్సిందా. బైలెల్లిండ్రటనా?!”.. అరుగుమీద పోచాలు పక్కన కూసుండుకుంట అడిగిండు.“ఈ వానకగ్గిదల్గా! ఉండుండి ఇయ్యాల్నే కొట్టాల్నా?! గిది ఎప్పటిదాకుంటదోగానీ.. వాళ్లయితే అప్పుడే బయలెల్లిండ్రంట. ఇంకో నాలుగైదు గంటల వరకు వస్తుండొచ్చు”.. అంగిలకేంచి బీడీ తీసి ఎలిగించుకుంట చెప్పిండు పోచాలు.“ఈ ముచ్చట ముసలోనికి తెల్సిందా?! ఎవలైన చెవులేసిండ్రా?! కర్మ పాడుగాను.. ఎందుకైనా మంచిది, వాళ్లు వచ్చేలోపట ఏదన్న గింతంత తినవెట్టుండ్రి”విచారపడి, గలుమవంక సూసుకుంట, అక్కడున్నోళ్లకు ఇషారలెక్క చెప్పిండు సామేలు.“రాజీరుకు ఇప్పుడే ఎట్లజెప్పుతరే! తెలిస్తే తట్టుకుంటడా?! ఇప్పుడప్పుడే చెప్పుడేంలేదు. ఎవ్వలు ఏడ్చేదిలేదు. రేపు కొడుకు, కోడలు, బిడ్డ, అల్లుడు వచ్చేదాక ఆగాలే! గిదే ముచ్చటను అందరు జరంత మదిలవెట్టుకుని మెదులుండ్రి” అని మల్లోమల్క చెప్పిన బొందయ్య, ఇంట్లకుజూసి..“లోపల ఎవ్వలున్నరవ్వా.. ఏమన్న వండితే మిత్తమంత ముసలోనికి తినిపించుండ్రి”జరంత అరిసినట్టే చెప్పిండు.“హా.. బాపూ! ఉన్నం ఉన్నం. లోపల సుధమ్మ ఉక్మ, చాయ్? చేస్తంది”ఇంట్లనుంచి ఎవరో సమాధానం చెప్పిండ్రు.రాజీరున్న గదిలకు పోవాల్నంటేనే బొందయ్య, సామేల్?కు ధైర్యం జాల్తలేదు. ఎళితే..‘మా నర్సవ్వకు ఏమైంది? ఎట్లున్నది?’ అని అడిగితే ఏం జెప్పాల్నో తెల్వక.. బయిటనే ఉండి చేతులు పిసుక్కుంటండ్రు. ఇంతల సుధమ్మ ఉక్మ, చాయ్? తీస్కొని ఆడికొచ్చింది. బయిట గాబరా పడుతున్న వాళ్ల లెక్కనే, తన పరిస్థితి ఉన్నదనే విషయాన్ని బయిట పడనీయకుండా.. లోలోపల్నే ఆగమాగం అవుకుంటలోపలికివొయ్యి..“తాతా.. ఓ తాతా! లెవ్వే లెవ్వు” అనిచిన్నగ పిల్సింది.ఆ అలికిడికి..“అవ్వా! వచ్చినవా.. నీ బాంచెన్?!” అని మంచాన్ని పునుక్కుంట లేచి కూసున్నడు రాజీరుకండ్లద్దాలు సర్దుకుంట.. ‘అవ్వో.. వాయ్యో’..అని మూలుగుకుంట, ఎడమ కాలును సవరించుకొని కూసున్నడు.“ఏమైంది బిడ్డా! అటే పోతివి”జరంత ఆయాసపడుకుంట అడిగిండు రాజీరు.“ఇంట్ల పనుండెనే. అన్నీ సవరించి వచ్చేసరికి కొంచమంత ఆల్చమైంది. ఉడుకుడు ఉక్మ, చాయ్? తెచ్చిన. తిను” అని ఉక్మ పిలేటునందిచ్చిం.రాజీరు దాన్ని తీసుకుంట..“నీ తిండి పాడుగాను. నేను దీనికంటలేను. మీ అమ్మమ్మ ఎట్లున్నదట. ఏమైన మంచి చెడ్డ సంగతి తెలిసిందా!? ఎవ్వలు ఇటు దిక్కు వస్తనేలేరు. నాకు ఏ ముచ్చట చెప్తలేరు. దవఖాన్ల ఒక్కదాన్నే ఇడిసిపెట్టిండ్రా. తోడెవలైన ఉన్నరా!?”సుధమ్మనే సూసుకుంట అడిగిండు. ఆయన మాటలు ఇనంగనే దుఃఖం ఆమె బొండిగలోకచ్చింది.కానీ, ఓర్సుకున్నది.“మంచిగనే ఉన్నదట. పోన్? జేసి తెల్సుకున్నలే! నువ్వైతే తిను” అని చెప్పింది.బల్ల మీదున్న జగ్గులనుంచి నీళ్లను గిలాసలపోసుకుంట, ఓరకంట తాతనే గమనించుకుంట,కండ్లల్ల తేలిన తడిని తుడ్చుకున్నది సుధమ్మ.“అయ్యో తల్లీ! నీకెంత కష్టమొచ్చిందే.. నువ్వు మంచిగుండి, నేను దవఖాన్లవడ్డా బాగుండేది గదనే!” అని రాజీరు ఎక్కిళ్లు వెట్టుకున్నడు.“ఏమన్న తింటందటనా?! డాక్టర్లు ఏమన్నరట?! ఈ కాలునొప్పి పాడుగాను. ఇది లేకుంటే నేనే ఎంబడుండేటోన్ని”అట్ల అనుకుంటనే, తన భార్యను గుర్తు చేసుకుని.. ఆమెకి తోడుగా ఉండలేదనే, తన చేతగాని తనాన్ని తిట్టుకున్నడు. “నువ్వైతే ముందు తిను. తర్వాత మాట్లాడుకుందం” అని రాజీరును మాటల్లవెట్టే దాంతో ఉక్మ ముద్దను నోట్లెవెట్టుకుని చప్పరించి, ముక్కిరిసిండు. చేతిలున్న కంచాన్ని సుధమ్మకు అందించి..“వద్దు బిడ్డా! ఎందుకో నోటికి సైసుతలేదు. చాయ్? బొట్టు తాగుతలే” అని చాయ్? గిలాసను తీసుకుని తాగసాగిండు.ఆ మాటలు ఇనంగనే గొల్లున ఏడవాల్నంత దుఃఖమొచ్చింది సుధమ్మకు.. అందుకనే అక్కడ ఉండలేక.. చీర కొంగును నోటికి అడ్డంబెట్టుకుని, ఏడుపుని బల్మీటికి ఆపుకొంట.. జప్పజప్ప నడుచుకుంట బయటికొచ్చింది.గది లోపల జరుగుతున్నదంత.. బయటనే ఉండి గమనిస్తున్న బొందయ్య, సామేల్?కు ఏం సమజ్? గాక, రువ్వడిగా సుధమ్మ వెనుకాల్నే నడిచిండ్రు.ఇంటిముందట చేరిన వాళ్లంతా.. జరిగిన సంగతిని రాజీరుకు ఎట్లజెప్పాల్నో తెల్వక, ఎవలకు తోచినట్లు వాళ్లు మాట్లాడుకుంటుండ్రు.నువ్వు చెప్పమంటే , నువ్వే చెప్పాల్నాని అనుకుంట, పెద్దమనిషికి ఎవ్వలుగూడా చెప్పేటందుకు ధైర్యం చాలుతలేదు. ముసురువట్టిన వాన, చిన్నంగా వణుకుడు పుట్టిస్తుంటే.. వెచ్చబడేందుకు మొగోళ్లంతా బెల్ట్? దుఖాన్లకు వెళ్లి వస్తుండ్రు.“మీరంతా ఓపారి నేను జెప్పేది జరంత ఇనుండ్రి. రాజీరుకు సెప్పుడు మనతోని కాదుగానీ.. కొడుకో కూతురో, లేకుంటే ఇంకెవలైన దగ్గరి చుట్టాలు వస్తే చెప్పిద్దాం. ఏమంటరు?” అని ఓ పెద్దమనిషి అడిగిండు.ఆ మాట సరింగనే ఉన్నదని అందరికీ అనిపించడంతో అట్లనే కానియ్యమన్నరు.తెల్వని రాజీరు జరంత కునుకేసిండు. ఏ రాత్రికో తెలివొచ్చి దిగ్గున కళ్లు తెరిచిండు. కట్టెలు, పిడికెలు కాలుతున్న కమురు వాసన ముక్కుకు తాకంగనే.. ఆ వాసనను రెండు మూడుసార్లు అనుమాన పడుకుంట పీల్చిండు. ఎందుకో గుండెల రాయి పడినంత అగులు బుగులైతుంటే.. ఏదో కీడు జరిగినట్లనిపించి మంచంలకేంచి మెల్లగ లేచిండు. పక్కనున్న చేతికర్రను అందుకొని దాని ఆసరాతోటి, తడుముకుంట లేచి నిలబడ్డడు. చేతి కర్ర సాయంతోని ఒంటికాలుమీద చిన్నగ గెంటుకుంట కిటికీ దగ్గరికెళ్లి బయిటికి సూసిండు.ఇంటిముంగట పందిరికింద ఎలుతుర్ల మనుషులు కూసున్న ఆనవాళ్లు కనవడ్డది. ఆ పక్కన్నే మంటలకేంచి పొగచ్చుడు కనవడంగనే.. కళ్లద్దాలను సర్దుకుని మల్లోమల్క నిగురాంచి సూసిండు. అంతే..“ఓ అవ్వా.. నా నర్సవ్వ! మాయిళ్లమే పోయినవానే.. నన్నాగంజేసి పోతివానే.. నన్నిడిసి నీకెట్ల పోబుద్దయ్యిందే నర్సవ్వా!” అని నెత్తి, చాతిల కొట్టుకుంట అరుపులు, కేకలు, పెడబొబ్బలతో ఏడుపందుకున్నడు. రాజీరు ఏడుపినంగనే, పందిట్లో ఉన్నోళ్లంతా దబ్బున ముందటి దర్వాజలకేంచి ఆయన గదిలకు ఉరికిండ్రు.కిటికికాడ కింద కూలవడిపోయి పసిపోరనిలెక్క ఏడుస్తున్న రాజీరు దుఃఖాన్ని ఇనంగనే.. అప్పటిదాకా ఏడుపును ఉగ్గవట్టుకున్నోళ్లంతా కంటికి ధారాలువడ ఏడ్వసాగిండ్రు.నర్సవ్వ తనని ఒంటరోన్నిజేసి, లోకాన్నిడిసి ఎల్లిపోయిన సంగతిని రాజీరు జీర్ణించుకోలేక పోతండు. ఇన్నేండ్లల్ల ఆమెతోటి నెరిపిన సంసార సాంగత్యాన్ని తల్సుకుంట నవిసినవిసి ఏడుస్తాంటే.. సూసెటోళ్లకు ఆయనను ఆపతరమైతలేదు.ఇంతల కుయ్? కుయ్? మనుకుంట అంబులెన్సు వచ్చింది. ఆ పాటికే పందిరి నెమ్మదిగా రాజీరును నర్సవ్వ పీనుగ కాడికి తీసుకుపోయిండ్రు. ఆమెను చూడంగనే..“నా నర్సవ్వా.. నన్నిడిసి నీ జాగల నువ్వు పోయినవ్? గానీ, నా గతేంగానే అవ్వా! నా పిల్లలు, నా బిడ్డలని తెగ ఆరాట పడితివిగదనే నర్సవ్వా.. ఇప్పుడు ఏమక్కరకొచ్చిండ్రే నా అవ్వా.. ఆళ్లను కంటాంగానీ, మన తలరాతను మార్చమని అడుగతమానే నర్సవ్వా!” అని ఏడ్చుకుంటనే..“ఈ పిచ్చిది.. నా బిడ్డ, నా కొడుకని రందివెట్టుకునే, మనాదిలవడి రోగాలు తెచ్చుకుని చచ్చిపోయి, నన్ను ఒంటరోన్ని చేసిందయ్యా! దాని మట్టుకు అదెల్లిపోయింది గానీ, నన్నెట్లా నెరిగిలవడ్డడు. అదిజూసిన కొందరు దబ్బున ఆయనను లేవట్టి గడాంచల కూసోబెట్టి కొద్దిగన్ని నీళ్లు తాగిపించి పండబెట్టిండ్రు.రాజీరు, నర్సవ్వ.. ఆ వాడల అందరితోని కలుపుగోలుగా ఉండే ఆలుమగలు. వాళ్ల లగ్గమయ్యేనాటికి ఉండెటందుకు ఇల్లుదప్ప గుంటెడు జాగలేదు. రెక్కల కష్టాన్నే నమ్ముకుని, పెయ్యి దాచుకోకుంట కూలినాలి చేసుకుంట.. కూతురు, కొడుకు పుట్టేనాటికి రెండెకరాల భూమిని సంపాయిచ్చిండ్రు. దాంట్ల ఎవుసం చేసుకుంటనే.. పెగ్గెలకు వోకుంట, బయిటి పనులగ్గూడ పోవుకుంట.. రూపాయి రూపాయి పోగేసి బిడ్డలిద్దరూ పెరిగి పెద్దయ్యే యాళ్లకు ఐదెకరాలు పోగుజేసిండ్రు. మిద్దె ఇంటిని కట్టుకున్నరు. బిడ్డలకు కష్టమనేది తెల్వకుంట పెంచిండ్రు.ఆళ్లకు అదురుష్టం నెత్తిన కూసున్నదేమో.. తవ్విన బాయిల పుష్కలంగ నీళ్లువడ్డయ్?. ఇంకేమున్నది.. ఏ దినుసేసిన ఇరుగ మరుగ దండి పంటలే పండేటివి. అంతా కలిసిరావడంతోటి బిడ్డకు మంచి సంబంధం జూసి ధూంధాంగా లగ్గంజేసిండ్రు.ఇగ కొడుకు రమేష్? సంగతికస్తే.. ఏమంత లగాంచి చదవకపోయినా, ఉన్న భూమిల ఎవుసం జేసుకుంటే సుఖంగనే బతికేటి సౌలతి ఉన్నదని నర్సవ్వకు దూరపు వరసైన అన్న బిడ్డ వసంతతోటి సంబంధం కుదరడంతో కొడుకుకు మనువుజేసిండ్రు.

# చనిపోయిన వారి ఓట్లతో ఎన్నికల నిర్వహణ -- ఈస్ట్ గాంధీనగర్‌లో మహిళా ప్యానల్ ఫిర్యాదు




**మంచితనం జర్నలిస్ట్ నాగారం:**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ పరిధిలోని ఈస్ట్ గాంధీనగర్ కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో తీవ్రమైన అవకతవకలు జరిగాయని మహిళా ప్యానల్ అధ్యక్ష అభ్యర్థి పోతంశెట్టి రేఖ ఆరోపించారు. చనిపోయిన వారి పేర్లతో, విదేశాలకు వెళ్లిన వారి పేర్లతో, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి పేర్లతో పెద్ద సంఖ్యలో దొంగ ఓట్లు వినియోగించారని ఆమె తెలిపారు.ఈస్ట్ గాంధీనగర్ కాలనీలో సుమారు 800కు పైగా కుటుంబాలు నివసిస్తున్నాయని, ఇప్పటివరకు కాలనీ కార్యవర్గంలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించలేదనే ఉద్దేశంతో 12 మంది మహిళలు కాలనీ అభివృద్ధి లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేశామని రేఖ వెల్లడించారు.అయితే, కొందరు మాజీ ప్రజాప్రతినిధులు మరియు రాజకీయ నేపథ్యం ఉన్న వ్యక్తులు కలిసి తమ మహిళా ప్యానల్?పై కుట్ర పన్నారని ఆరోపించారు. మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి వర్గం దొంగ ఓట్ల సహాయంతో సత్యసాగర్ ప్యానల్ అభ్యర్థి గెలుపును ఖాయం చేసిందని పేర్కొన్నారు.దొంగ ఓట్ల అంశాన్ని ఎన్నికల కమిటీ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదని, ఎన్నికల ప్రక్రియ మొత్తం పక్షపాతంగా జరిగిందని ఆమె విమర్శించారు. ఎన్నికల మధ్యలోనే అనేక దొంగ ఓట్లు గుర్తించి ఎన్నికలు వాయిదా వేయాలని కోరినా, కమిటీ మొండి వైఖరితో ఎన్నికలు కొనసాగించిందని తెలిపారు.మహిళల గెలుపు ఖాయమని తెలిసిన తరువాత రాత్రికి రాత్రి మద్యం, డబ్బుల పంపిణీ జరిగిందని ఆరోపిస్తూ, ఈ ఎన్నికల్లో రాజకీయ జోక్యం స్పష్టంగా కనిపించిందని అన్నారు.ఈ ఎన్నికలను తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, అయినప్పటికీ తనను నమ్మి ఓటు వేసిన ఓటర్లకు, ప్యానల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ సంక్షేమం కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని, ఈ ఎన్నికలపై న్యాయపోరాటానికి సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.ఈ అంశాన్ని అన్ని సామాజిక మాధ్యమాలు, వార్తా చానళ్లు, పత్రికల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మీడియా మిత్రులను ఆమె కోరారు. అవసరమైతే కోర్టును ఆశ్రయించనున్నట్లు కూడా తెలిపారు.




# చెరువులే వ్యవసాయానికి జీవనాధారం

**నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలకు తీరని నష్టం: తెలంగాణ రైతు పరిరక్షణ సమితి**

**మంచితనం జర్నలిస్ట్ మేడ్చల్ మల్కాజ్గిరి:**
చెరువులే వ్యవసాయానికి ప్రధాన జీవనాధారమని, వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలంగాణ రైతు పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఇంద్రపాల భవాని సత్యనారాయణ అన్నారు. చెరువులను కబ్జా చేసే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చెరువుల పరిరక్షణను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలకు తీరని నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 12వ విడత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దాతలు మరియు మిత్రుల సహకారంతో 12వ విడత అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ఈ అన్నదాన కార్యక్రమానికి నాగారం డివిజన్ రవీంద్రనాథ్ నగర్ కాలనీకి చెందిన బార్ల జంగారెడ్డి, తోట కుమారస్వామి సహకరించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం సుమారు 100 మందికి అన్నదానం అందిస్తున్నామని, మరింత మంది దాతలు ముందుకు వస్తే ఇంకా ఎక్కువ మందికి సేవలు అందించగలమని




పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు పరిరక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షుడు దావత్ అరుణ్ కుమార్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు అంబాల విష్ణు, కోశాధికారి చిక్కుడు నరసింహ, ఎం.డి. రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.


# కబ్జాల నుంచి పార్కు స్థలాలను కాపాడండి

**-భూముల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగల శ్రీశైలం**

**-జిల్లా అదనపు కలెక్టర్కు వినతి పత్రం అందజేత**

**మంచితనం జర్నలిస్ట్ యాచారం:**
జిల్లా,యాచారం మండలం,తమ్మలోనిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ పంచాయతీ,డిటీసీపీ లేఅవుట్లలో ఉన్న పార్కు స్థలాలు అక్రమ కబ్జాలకు గురవుతున్నాయని తెలంగాణ భూముల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగల శ్రీశైలం ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ ప్రధాన హైవే రోడ్డుకు సమీపంలో ఉన్న లేఅవుట్లలో భూముల ధరలు విపరీతంగా పెరగడంతో,కొందరు ప్రైవేట్ వ్యక్తులు నకిలీ పత్రాలను సృష్టించి ప్రభుత్వానికి కేటాయించిన పార్కు స్థలాలను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.ఇలాంటి అక్రమ కబ్జాల వల్ల ప్రజా ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని,భవిష్యత్ తరాలకు అవసరమైన ఓపెన్ స్పేస్?లు నశించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.కావున గ్రామ పంచాయతీకి కేటాయించిన పార్కు స్థలాలలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని,సరిహద్దులు స్పష్టంగా గుర్తించి అక్రమ కబ్జాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్?ను కోరారు.





ESTD: 2024

Regd No:705/202

భూముల పరిరక్షణ సమితి తెలంగాణ

BHOOMULA PARIRAKSHANA SAMITHI TELANGANA

GODUKONDLA RAVEEN PRESIDENT | SRISAILAM GANGALA VICE PRESIDENT | SANJEEVA TANDRA GENERAL SECRETARY | DEVAIAH TANDRA JOINT SECRETARY | MANDHA LINGAM TREASURER | EXCUTIVE MEMBERS BAL REDDY, SHANKAR

H.No.2-85/ MONDIGOWRELLY/YACHARAM/RANGA REDDY/TELANGANA-501509 9000280216,79815184

Date:19-01-2026

శ్రీయుత గౌరవనీయులైన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారికి నమస్కరించి వ్రాయు విన్నపం

విషయం:- కబ్జాలకి గురవుతున్న పార్కింగ్ స్థలాలను కాపాడుట గురించి

పై విషయానుసారం తమరితో మనవి చేయునది ఏమనగా రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం తమ్మలోనిగూడ గ్రామ పంచాయతీ పరిధిలో పదుల సంఖ్యలో గ్రామ పంచాయతీ, డి.టి.సి.పి లేఅవుట్ల పార్కులకు ప్రభుత్వ అవసరాలకు ప్లాట్లను వదిలేశారు. ఈ యొక్క లేఔట్‌లు హైవే రోడ్డుకు ప్రక్కనే ఉండటంతో భూముల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో కొందరు ప్రవేట్ వ్యక్తులు దొంగ పత్రాలన సృష్టించి పార్కు స్థలాలను కబ్జా చేస్తున్నారు. కావున తమరు దయచేసి గ్రామపంచాయతీకి కేటాయిం పార్కు స్థలాలలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకొని కాపాడగలర మనవి చేయుచున్నాను.


D.P.O
19/1/2026

ఇట్లు
గంగల శ్రీశైలం
ఉపాధ్యక్షులు
తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి
ఫోన్ నెం: 9441231741

PRAJAVANI SECTION
RANGA REDDY DISTRICT
DATE 19/1/26

మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక
మంగళవారం, జనవరి 20 2026


## ఆత్మలకు ఓట్లు.. సచ్చినోళ్లకు ఓటు హక్కు కల్పించిన పుణ్యాత్ములు అని బాల్క సుమన్ సెటైర్లు



**చెన్నూరు :** చెన్నూరు బల్దియాలో అధికారుల నిర్లక్ష్యం తేటతెల్లమైంది. తొలి జాబితాలోని పొరపాట్లను సరిచేసి ఓటర్ల జాబితాను విడుదల చేయాలన్న ఎన్నికల సంఘం ఆదేశాలను తుంగల తొక్కి తప్పుల తడకలతో ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేసింది. ఇందులో ఒక్కో ఓటరు పేరు రెండు నుంచి మూడు వార్డుల్లో ఉండగా.. గతేడాది మృతి చెందిన మృతుల సంఖ్య సైతం జాబితాలో ఉన్నాయి. చెన్నూర్ మున్సిపాలిటీలో మొత్తం 19,903 మంది ఓటర్లు ఉండగా.. ఇందులో 400లకు పైగా మృతులకు ఓట్లు ఉన్నాయి. వార్డుకు 900 నుంచి వెయ్యి మంది ఓటర్లు ఉండగా.. 25 నుంచి 30 వరకు మృతులకు ఓట్లు ఉండటం గమనార్హం. వార్డుల వారీగా ఓటరు జాబితాలను పరిశీలించిన రాజకీయ పార్టీల నాయకులు అధికారుల తీరుపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ ద్వారానే జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తుండగా.. ఏడాదిలో ఎంతమంది మృతిచెందారనే జాబితా అధికారుల ఉంటుందని.. దాని ప్రకారం మృతుల ఓట్లను తొలగించడం లేదని మండిపడుతున్నారు. ఆత్మల పేర్లను ఓటర్ జాబితాలో పొందపరచడంపై విమర్శలు గుప్పిస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యంపై బీఆర్?ఎస్ నేత బాల్క సుమన్ కూడా విమర్శలు గుప్పించారు. చెన్నూరు అధికారులు గొప్ప మనసు చాటుకున్నారని.. సచ్చినోళ్లకు ఓటు హక్కు కల్పించిన పుణ్యాత్ములు అని సెటైర్లు వేశారు. అవసరమైతే ఆత్మలకు టికెట్ ఇవ్వాలని ఈ మహాత్ములు కోరుతారేమో అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ పాలనలో ఇవన్నీ కామనే అని సామాన్యులు అంటున్నారని తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ పోటీపై ఎంపీ అప్పలనాయుడు సమాధానమిదే




**హైదరాబాద్/అమరావతి, జనవరి 19:** ఏపీలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడిస్తామని విజయనగరం ఎంపీ అప్పలనాయుడు స్పష్టం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వార్డ్ మెంబర్ నుంచి కార్పొరేషన్ వరకు కూటమి అభ్యర్థులే విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మాజీ సీఎం వైఎస్ జగన్ రెడ్డి ఐదేళ్లలో చేయలేని అభివృద్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబు 16 నెలల్లో చేసి చూపించారని అన్నారు. ఇరు తెలుగు రాష్ట్రాలు చంద్రబాబుకు రెండు కళ్లు అని ఎంపీ అన్నారు. తెలంగాణలోనూ తెలుగుదేశం పార్టీకి మంచి ఆదరణ ఉందని చెప్పారు.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పోటీచేసే అంశంపై పార్టీ నిర్ణయం తీసుకుంటుందని అప్పలనాయుడు వెల్లడించారు. బీఆరచవతీతీచస్, వైసీపీ కుమ్మక్కై సీఎం చంద్రబాబు మీద ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. నదీ జలాలపై బురద రాజకీయాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. జగన్ కోర్టుకు హాజరైతే బీఆరచవతీతీచస్ వాళ్లు ఫ్లెక్సీలు పెట్టి స్వాగతం చెబుతున్నారని.. కేటీఆర్ ఖమ్మం వెళ్తే వైసీపీ నేతలు ఫ్లెక్సీలు పెడతారంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ, బీఆరచవతీతీచస్.. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం సరికాదని ఎంపీ అన్నారు.మాజీ సీఎం జగన్ బెంగళూరులో కూర్చుని కుట్రలు చేస్తున్నారని విజయనగరం ఎంపీ ఆరోపించారు. బీఆరచవతీతీచస్ నాయకులు కూడా బెంగళూరు ప్యాలెస్ నుంచే కుట్రలో భాగమవుతున్నారని విమర్శించారు. జగన్ ఐదేళ్లు సీఎంగా ఉండి రాయలసీమకు ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా అని ప్రశ్నించారు. జగన్, బీఆర్?ఎస్ నాయకులు సొంత వ్యాపారం కోసం కాకుండా అధికారంలో ఉన్నప్పుడు ఒక్కసారైనా ప్రజల సమస్యలపై చర్చించారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ రెండు పార్టీల నాయకులు టీడీపీపై అసూయపడుతున్నారని అప్పలనాయుడు అన్నారు.

## జన్వాడ భూముల కేసులో ఈడీ కోర్టు కీలక ఆదేశాలు




**హైదరాబాద్, జనవరి19 :** భారతదేశ ఆర్థిక చరిత్రలోనే అతిపెద్ద కార్పొరేట్ మోసాల్లో ఒకటిగా పేరుగాంచిన సత్యం కంప్యూటర్స్ స్కామ్ మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ స్కామ్‌కు సంబంధించిన జన్వాడ భూములవ్యవహారంపై ఇప్పుడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కోర్టులో విచారణ కొనసాగుతోంది. ఈ నేపథ్యం లోనే హైదరాబాద్ నాంపల్లి కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.
ఏంటీ జన్వాడ ల్యాండ్స్ వ్యవహారం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న విలువైన భూములు, ముఖ్యంగా జన్వాడ ప్రాంతంలోని ల్యాండ్స్, సత్యం స్కామ్?లో భాగంగా అక్రమంగా కొనుగోలు చేశారనే ఆరోపణలు చాలా కాలంగా ఉన్నాయి. సత్యం కంప్యూటర్స్ ద్వారా దారి మళ్లించిన నిధులను వినియోగించి ఈ భూములు కొనుగోలు చేశారని ఈడీ దర్యాప్తులో తేలింది. సీబీఐ గతంలో చేసిన విచారణలో కొన్ని అంశాలు వెలుగులోకి వచ్చినప్పటికీ, హైదరాబాద్ చుట్టుపక్కల వందల ఎకరాల భూముల వివరాలు పూర్తిగా బయటపడలేదని ఈడీ అధికారులు తెలిపారు. జన్వాడ ల్యాండ్స్ వ్యవహారం రాజకీయ, వ్యాపార వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో ఈ భూముల కొనుగోలు పెద్ద సంచలనం సృష్టించింది.ఈడీ కోర్టులో అభినవ్ పిటిషన్ ఈ కేసులో తాజాగా.. అభినవ్ అనే వ్యక్తి కీలకంగా మారాడు. జన్వాడ భూముల వ్యవహారంపై తనకు తెలిసిన విషయాలను కోర్టు ముందు వెల్లడించేందుకు సిద్ధంగా ఉన్నానంటూ అభినవ్ ఈడీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. తాను ఈ స్కామ్?లో జరిగిన అసలు విషయాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నానని, సాక్షిగా వాంగ్మూలం ఇవ్వడానికి అవకాశం ఇవ్వాలని కోరాడు. ఈ నేపథ్యంలో ఈ కేసును మరింత సమగ్రంగా తీసుకెళ్లే అవకాశము ందని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.అభినవ్ వాంగ్మూలం కీలకం.అభినవ్ వాంగ్మూలం కొత్త ఆధారాలను బయటపెట్టే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటివరకు తెలియని బినామీ లావాదేవీల వివరాలు, రాజకీయ, వ్యాపార సంబంధాల వంటి కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. కోర్టు ఆయనను సాక్షిగా అనుమతిస్తే, కేసు దిశ పూర్తిగా మారే అవకాశం ఉంది.

## కొత్త రేషన్ కార్డులపై సీఎం రేవంత్ సంచలన ప్రకటన

**ఖమ్మం జిల్లా :** తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి తీపికబురు అందించారు. అర్హులైన ప్రతీఒక్క కుటుంబానికి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. ఒకవేళ అర్హత ఉన్నా రేషన్ కార్డు అందకపోతే కొత్తగా దరఖాస్తులు చేసుకోవాలని రాష్ట్రంలోని ప్రజలందరికీ సూచించారు. రాష్ట్రంలోని ప్రతీ పేద కుటుంబానికి రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించారు. అర్హత ఉండి లబ్ది పొందకుండా ఎవరూ ఉండకూడదని తెలిపారు.ఖమ్మం జిల్లా మద్దులపల్లిలో బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా రేషన్ కార్డులపై కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వంలో పేదలెవ్వరూ ఇబ్బంది పడకూడదని, ఏ ఒక్కరూ ఆహార భద్రతకు దూరం కాకూడదని అన్నారు. రేషన్ కార్డుకు అర్హత ఉండి ఇప్పటివరకు పొందనివారు తప్పనిసరిగా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఖమ్మం జిల్లా మద్దులపల్లిలో బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా రేషన్ కార్డులపై కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వంలో పేదలెవ్వరూ ఇబ్బంది పడకూడదని, ఏ ఒక్కరూ ఆహార భద్రతకు దూరం కాకూడదని అన్నారు. రేషన్ కార్డుకు అర్హత ఉండి ఇప్పటివరకు పొందనివారు తప్పనిసరిగా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# స్కూళ్ల గేట్లకు తాళాలు విద్యార్థుల అగచాట్లు

**భువనగిరి/నాగర్ కర్నూల్, జనవరి 19:** ప్రభుత్వ అధికారుల అలసత్వం.. రాజకీయ పార్టీల నిర్లక్ష్యం.. స్థానిక నేతల కమీషన్ల కక్కుర్తి.. ఇలా వీటిలో ఏదో ఒకటి బలంగా పని చేస్తోంది. వాటి కారణంగా విద్యార్థులు, వారికి విద్య నేర్పిన ఉపాధ్యాయులు తరచూ ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. తాజాగా.. తెలంగాణలోని రెండు జిల్లాల్లో దాదాపుగా ఇదే పరిస్థితి నెలకొంది.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బీఆరచవతీతీచస్ ప్రభుత్వ హయాంలో మాజీ సర్పంచ్ కీసరి రాంరెడ్డి అదనపు భవన నిర్మాణం చేపట్టారు. ఆ నిధులకు సంబంధించిన నగదు నేటికీ ఆయన చేతికి అందలేదు. నిధుల కోసం ఆయన పలుమార్లు ప్రభుత్వ కార్యాలయాలకు చెప్పులరిగేలా తిరిగారు. కానీ వారి నుంచి కనీస స్పందన లేకుండా పోయింది.దీంతో ఆగ్రహించిన రాంరెడ్డి.. సోమవారం ఆ పాఠశా



ల గేటుకు తాళం వేశారు. సంక్రాంతి సెలవులు ముగించుకుని పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ఆ గేటుకు తాళం ప్రత్యక్షమైంది. దీంతో పాఠశాల గేటు ముందు వారంతా గంటల తరబడి నిలబడి ఉన్నారు. అలాగే ఉపాధ్యాయులు సైతం వారితో కలిసి అక్కడే నిల్చోవాల్సి వచ్చింది. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని.. ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.మరోవైపు.. నాగర్ కర్నూల్ జిల్లా కోడేర్ ప్రభుత్వ పాఠశాలకు కాంట్రాక్టర్లు తాళం వేశారు. మన ఊరు – మన బడి నిర్మాణ భవనానికి సంబంధించిన బిల్లులు రాలేదంటూ పాఠశాల గేటుకు వారు తాళం వేశారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు గంటల పాటు గేటు బయటే నిరీక్షించారు. ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ఎంఈఓ భాస్కర్ శర్మ జోక్యం చేసుకుని.. పాఠశాల కాంట్రాక్టర్లతో మాట్లాడారు. ఆ తర్వాత పాఠశాల గేటుకు వేసిన తాళాన్ని తొలగించారు. అనంతరం.. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులూ పాఠశాలల్లోని తరగతి గదులకు వెళ్లారు. కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన నగదు వెంటనే చెల్లించాలని.. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వానికి విద్యార్థుల తల్లిదండ్రులు సూచిస్తున్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు ఇన్‌చార్జ్‌లను ప్రకటించిన కాంగ్రెస్

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగడానికి సమయం ఆసన్నమైంది. మేడారం వేదికగా జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయంతో పాలనా యంత్రాంగం ఒక్కసారిగా పరుగులు తీస్తోంది. మరో మూడు రోజుల్లోనే రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు సంకేతాలు వెలువడటంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి.మున్సిపల్ సమరానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కీలక భేటీలో ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిశ్చయించింది. కేవలం ఎన్నికల నిర్వహణే కాకుండా, జిల్లాల పునర్విభజన వంటి కీలక పాలనాప రమైన మార్పులకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు సంబంధించి రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తవ్వడం వల్ల.. ఈ దఫా ఎన్నికలు మరింత పోటీతో కూడి ఉండే అవకాశం ఉంది. పట్టణ ఓటర్లను ఆకర్షించడం ద్వారా తమ బలాన్ని నిరూపించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.అయితే దీనిలో భాగంగానే.. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా పార్టీకి పట్టు చిక్కేలా ముఖ్యమంత్రి



ప్రత్యేక వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. సీనియర్ మంత్రులకు ఆయా నియోజ కవర్గాల ఇన్-ఛార్జ్ బాధ్యతలను అప్పగించారు. వీరు అభ్యర్థుల ఎంపిక నుంచి క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను ఏకం చేయడం వరకు అన్ని బాధ్యతలను పర్యవేక్షిస్తారు. యమించిన వారిలో ముఖ్యంగా.. నిజామాబాద్‌కు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మల్కాజ్?గిరికి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చేవెళ్లకు శ్రీధర్‌బాబు, ఆదిలాబాద్?కు సుదర్శన్ రెడ్డి, కరీంనగర్‌కు తుమ్మల నాగేశ్వరరావు, వరంగల్?కు పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మంకు కొండా సురేఖ మంత్రులు ఉన్నా రు. ఈ నియామకాల ద్వారా స్థానిక నాయకత్వంలో ఉన్న అసంతృప్తిని తొలగించి. ఐక్యంగా ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది.అభ్యర్థుల వేటలో ఆశావహులు..నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుండటంతో.. టికెట్ల కోసం ఆశావహులు మంత్రులు, ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు మొదలుపెట్టారు. ముఖ్యంగా అధికార పార్టీలో పోటీ అధికంగా ఉంది. గత పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న కార్యకర్తలు, ఇప్పుడు అధికారంలో ఉండటంతో మున్సిపల్ పీఠాలను కైవసం చేసుకోవాలని ఆరాటపడుతున్నారు. అటు ప్రతిపక్షాలు కూడా పట్టణ ప్రాంతాల్లో తమ పట్టు కోల్పోకుండా గట్టి పోటీ ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి.ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ముఖ్యంగా పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు ఈ ఎన్నికల్లో ప్రధాన అజెండాగా మారనున్నాయి. మరోవైపు.. పెండింగ్?లో ఉన్న సమస్యలను పరిష్కరించడంపై అధికారులు దృష్టి సారించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తే కొత్త పథకాలకు అవకాశం ఉండదు కాబట్టి.. సాధ్యమైనంత త్వరగా అభివృద్ధి పనుల శంకుస్థాపనలను పూర్తి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

## కవితతో ప్రశాంత్ కిషోర్ వరుస భేటీలు

హైదరాబాద్, జనవరి 19: వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలంగాణ రాజకీయాల్లో బలమైన ముద్ర వేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భావిస్తున్నారు. సొంత పార్టీని స్థాపించడం ద్వారా ఎన్నికలకు వెళ్లాలని ఆమె నిర్ణయించినట్లు తెలుస్తోంది. అందుకోసం ఆమె వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్?తో కవిత వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. దాదాపు 60 రోజుల వ్యవధిలో రెండుసార్లు ప్రశాంత్ కిశోర్ హైదరాబాద్ వచ్చి.. కవితతో భేటీ అయినట్లు సమాచారం.సంక్రాంతి పండగ వేళ.. హైదరాబాద్?లో కవిత, పీకేలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల కోసం పార్టీ ఏర్పాటు.. తమ పార్టీని ప్రజలు ఓన్ చేసుకోవడం.. ప్రజల కోణంలో ఎలా



పనిచేయాలనే అంశంతో పాటు వివిధ అంశాలపై ప్రశాంత్ కిశోర్?తో కవిత సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. ఇక పార్టీ విధానాల రూపకల్పన కోసం ఇప్పటికే 50 కమిటీలతో కవిత అధ్యయనం చేయిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ స్వీయ రాజకీయ అస్తిత్వ పరిరక్షణ కోసం పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో కవిత వేగం పెంచిన విషయం విదితమే.ఎంపీగా గెలిచి.ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కవిత క్రియాశీలక పాత్ర పోషించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. అదే సమయంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో నాటి టీఆరచవతీతీచస్ పార్టీ అభ్యర్థిగా కవిత గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో అంటే.. 2019లో అదే స్థానం నుంచి మళ్లీ బరిలో దిగి.. బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు.బీఆరచవతీతీచస్ తరఫున కవితను శాసనమండలికి ఆ పార్టీ అధినేత కేసీఆర్ పంపారు.

## మేడారం జాతరలో పిల్లలు తప్పిపోరు జియోట్యాగ్ బేస్‌డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్

**మేడారం:** సాధారణంగా ఏదైనా రద్దీ ప్రదేశాల్లో లేదా జాతరల్లో చిన్న పిల్లలు తప్పిపోయారనే వార్తలు మనం చూస్తూనే ఉంటాం. అందుకే ఈసారి మేడారం జాతరలో పోలీసులు కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత సాయంతో అనేక అంశాలను వినియోగించి భద్రతా చర్యలు చేపడుతున్నారు. పిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా ఉండేందుకు జియోట్యాగ్?లను, నిఘా కోసం డ్రోన్లను, తొక్కిసలాట ముప్పును నివారించేందుకు జూమ్? కెమెరాలను వాడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోలీసు అధికారులు వివరించారు. జాతర భద్రత ఏర్పాట్లపై ఆదివారం ఆయన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, డీజీపీ శివధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.450కి పైగా సీసీటీవీ కెమెరాలు : ఈ నెల 28 నుంచి 31 వరకు భారీగా తరలివచ్చే భక్తులకు రక్షణపరంగా ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని రేవంత్ రెడ్డి పోలీసులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి, అక్కడ 450కి పైగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల వ్యవస్థను పరిశీలించారు. ఈ కెమెరాలు హైదరాబాద్‌లోని 'తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానమై నిరంతరం నిఘా ఉంచుతాయని ములుగు ఎస్పీ కేకన్ సుధీర్ రామ్‌నాథ్ సీఎంకు వివరించారు.



ఈ సమావేశంలో ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీపీ విజయ్‌కుమార్, ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.జాతర కోసం 13 వేల మందికి పైగా పోలీసు సిబ్బందిని మోహరిస్తున్నారు. మేడారం 2.0లో భాగంగా ప్రవేశపెట్టిన అత్యాధునిక 'టీజీ-క్వెస్ట్' అనే ఏఐ ఆధారిత డ్రోన్ వ్యవస్థ 30 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన దట్టమైన అటవీ ప్రాంతం, రహదారులు, జంపన్నవాగు ప్రాంతాల్లో భద్రత ౦ పర్యవేక్షిస్తుంది.తొక్కిసలాట ముప్పును నివారించేందుకు డ్రోన్లతోపాటు హీలియం బెలూన్లకు అమర్చిన పాన్-టిల్ట్-జూమ్ (పీటీజెడ్) కెమెరాలను వాడుతున్నాం.శాంతిభద్రతల పరిరక్షణ కోసం 12 ప్రత్యేక క్రైమ్ బృందాలు నియమించాం. పార్కింగ్ తదితర ప్రాంతాల్లో బైక్ పెట్రోలింగ్ యూనిట్లను ప్రవేశపెట్టాం. ముఖ గుర్తింపు సాంకేతికతను ఉపయోగించి పాత నేరస్థులను గుర్తిస్తాం. అనుమానాస్పద వస్తువులను పసిగట్టి రియల్ -టైమ్ హెచ్చరికలు పంపిస్తాం.2,000 ఎకరాల విస్తీర్ణంలో 37 పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేశాం. భక్తులకు మార్గనిర్దేశం చేయడానికి 50కి పైగా అనౌన్స్?మెంట్? పాయింట్లను ఏర్పాటు చేశాం.పిల్లలు, వృద్ధులకు జియోట్యాగింగ్ : జాతరలో క్రితంసారి 30 వేల మంది వరకు తప్పిపోయిన నేపథ్యంలో ఈసారి వొడాఫోన్-ఐడియాతో కలిసి 'జియో ట్యాగ్ బేస్‌డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్?' వ్యవస్థను సిద్ధం చేశారు. భక్తులు గద్దెలకు చేరుకునే పస్రా, తాడ్వాయి మార్గాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లలో పిల్లలు, వృద్ధుల వివరాలను నమోదు చేసుకొని జియోట్యాగ్?లు వేస్తారు. వివరా లను తెలుగు, ఆంగ్లం, తమిళం, హిందీ భాషల్లో నమోదుకు అవకాశం కల్పిస్తున్నారు. ట్యాగ్?ను ధరించినవారు తప్పిపోతే క్యూఆర్ కోడ్ ఆధారంగా కనిపెడతారు. ఇలాంటి ప్రయోగం శబరిమలలో విజయవంతం కావడంతో మేడారంలోనూ అమలు చేస్తున్నారు.

## ఒకే విడతలో మున్సిపల్ ఎన్నికలు- ఒకట్రెండు రోజుల్లో నోటిఫికేషన్

: రాష్ట్రంలో పురపోరుకు సర్వం సిద్ధమైంది. 7 నగర పాలక సంస్థలు, 116 పురపాలికల ఎన్నికల షెడ్యూల్ జారీకి ఈసీ సమాయత్తం అవుతోంది. ఒకటి, రెండు రోజుల్లో షెడ్యూల్ విడుదలకు సిద్ధమైన ఈసీ, ఈ ఎన్నికలను ఒకే విడతలో నిర్వహించే యోచనలో ఉంది. మున్సిపల్? ఎన్నికలకు మార్గదర్శకాలు జారీ చేసింది.రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తవగా : రాష్ట్ర మంత్రివర్గం ఆమోదంతో మున్సిపల్? పోరుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సమాయత్తమైంది. ఒకటి, రెండు రోజుల్లో షెడ్యూల్? విడుదల చేసేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన దస్త్రం ఇవాళ ఎన్నికల సంఘానికి చేరనుంది. అందుకు అనుగుణంగా ఈసీ సమావేశమై షెడ్యూల్ విడుదల చేస్తుంది. ఇప్పటికే మహబూబ్‌నగర్, కరీంనగర్, మంచి ర్యాల, కొత్తగూడెం, రామగుండం, నల్గొండ, నిజామాబాద్ నగరపాలక సంస్థలతో పాటు 116 పురపాలికల్లో ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్‌బాక్స్‌లు సిద్ధమయ్యాయి. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తవగా, వాటిపై గెజిట్లు జారీ అయ్యాయి.ఒకే విడతలో మున్సిపల్ ఎన్నికలు! – ఒకట్రెండు రోజుల్లో నోటిఫికేషన్ నోటిఫికేషన్ విడుదలైన 15 రోజుల్లో : రాష్ట్రంలోని అన్ని నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలకు ఒకే దఫాలో ఎన్నికలు జరపాలని ఈసీ భావిస్తోంది. నోటిఫికేషన్




విడుదలైన తర్వాత 15 రోజుల్లో పోలింగ్? జరగనుంది. పోలింగ్ పూర్తైన తర్వాత రెండ్రోజులకు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు జరిగి ఎన్నికలకు ఆటంకం కలిగితే మరుసటి రోజు రీపోలింగ్? నిర్వహించే అవకాశం ఉంది. ఆ తర్వాత రోజు అధికారులు ఓట్ల లెక్కింపు పూర్తి చేసి ఫలితాలు ప్రకటిస్తారు. ఆ తర్వాత మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికకు నోటిఫికేషన్‌జారీ చేయనున్నారు. ఎన్నికైన కార్పొరేటర్లతో మేయర్, డిప్యూటీ మేయర్, వార్డు కౌన్సిలర్లతో ఛైర్?పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికలు జరిపి ఫలితాలను ప్రకటిస్తారు.పోటీ చేసేందుకు ఈ అర్హతలు : మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థుల అర్హతలు, వ్యయ పరిమితి ఇతర అంశాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు విడుదల చేసింది. భారత పౌరులై ఉండి, కనీసం 21 ఏళ్లు నిండి ఉండాలని తెలిపింది. కార్పొరేటర్‌గా పోటీ చేస్తుంటే కార్పొరేషన్ పరిధిలోని ఏదైనా డివిజన్, కౌన్సిలర్‌గా పోటీ చేస్తుంటే ఆ మున్సిపాలిటీ పరిధిలోని ఏదైనా వార్డులో ఓటరై ఉండాలని పేర్కొంది. పోటీ చేసే అభ్యర్థి ఆయా నగర లేదా పురపాలికల్లో కాంట్రాక్టర్‌గా ఉండకూడదు. నగర లేదా పురపాలికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో లాభదాయక పదవులు చేపట్టకూడదని స్పష్టం చేసింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసు నుంచి తొలగించి ఉంటే పోటీకి అనర్హులని ఈసీ తెలిపింది. గతంలో పోటీ చేసి ఎన్నికల వ్యయ వివరాలు సమర్పించనందుకు ఈసీ అనర్హులుగా ప్రకటించిన వారు, ఐపీ పెట్టిన వారు పోటీ చేయరాదని పేర్కొంది. పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థికి సంబంధిత పార్టీ నుంచి బీఫామ్? ఉండాలని తెలిపింది. నామినేషన్ల ఉప సంహరణ చివరి తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోపు రిటర్నింగ్ అధికారికి బీఫాం అందించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. పార్టీ అభ్యర్థిని స్థానిక వార్డు లేదా డివిజన్‌లోని ఒక ఓటరు ప్రతిపాదించాల్సి ఉండగా, ఒక అభ్యర్థికి ప్రతిపాదించిన వ్యక్తి మరో అభ్యర్థికి ప్రతిపాదించరాదని తెలిపింది.


మంచితనం
MANCHITANAM JOURNALIST DAILY
దినపత్రిక


# వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఈడీ నోటీసులు జారీ



**అమరావతి, జనవరి 19:** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్‌లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఈడీ నోటీసులు జారీ చేసింది. జనవరి 23న వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలంటూ ఎంపీ మిథున్ రెడ్డికి జారీ చేసిన నోటీసుల్లో ఈడీ స్పష్టం చేసింది. ఈ లిక్కర్ స్కామ్‌లో ఆయన కీలక పాత్ర పోషించారని ఈడీ అనుమానిస్తోంది. అలాగే ఈ వ్యవహారంలో హవాలా, మనీ ల్యాండరింగ్ రూపంలో భారీఎత్తున అక్రమాలు జరిగినట్లు ఈడీ అనుమా నిస్తోంది. ఈ నేపథ్యంలో వైసీపీ ఎంపీకి నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసులో మిథున్ రెడ్డి అరెస్టయ్యారు. అనం తరం ఆయన్ని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ప్రస్తు తం ఆయన బెయిల్‌పై విడుదలైన విషయం విదితమే. మరోవైపు వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సైతం రెండ్రోజుల క్రితం ఈడీ నోటీసులు జారీ చేసింది. జనవరి 22వ తేదీన విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. వైసీపీ పభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్?పై జరిగిన విచారణలో ఇప్పటికే పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ స్కామ్ లో కీలక పాత్ర పోషించిన రాజ్ కసిరెడ్డి ఆస్తులను సైతం ప్రభుత్వానికి అటాచ్ చేశారు. అలాగే ఈ కేసులో విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను అరెస్ట్ చేశారు. ప్రస్తుతం వారు బెయిల్‌పై బయట ఉన్నారు. ఈ స్కామ్‌లో తవ్వే కొద్దీ కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అంతేకాకుండా.. ఎంపీ మిథున్ రెడ్డి ఈ కేసులో కీలక పాత్ర పోషించారనే ప్రచారం సాగుతోంది. దాంతో విచారణకు హాజరుకావాలంటూ ఆయనకు నోటీసులు జారీ చేసింది. ఆ ముందు రోజే విచారణకు హాజరు కావాలంటూ విజయసాయిరెడ్డికి ఈడీ నోటీసులు ఇచ్చింది. అయితే వైసీపీతోపాటు రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

# వేమన నీతి సూత్రాలు సమాజానికి అనుసరణీయం



**అమరావతి, జనవరి 19:** ప్రజాకవి, సామాజిక సంస్కర్త యోగి వేమన జయంతిని రాష్ట్ర ప్రభుత్వ అధికారికంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యోగి వేమనకు ఘన నివాళులర్పించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. వేమన తన పద్యాల ద్వారా కులమత భేదాలు, మూఢ నమ్మకాలను పారద్రోలిన కృషిని ప్రశంసించారు. 'విశ్వదాభిరామ వినురవేమా' అనే నీతి సూత్రాలు ఈనాటి సమాజానికి మార్గదర్శకమని, ఆయన బోధనలు అనుసరణీయమని చంద్రబాబు కొనియాడారు. చంద్రబాబు ట్వీట్.'ప్రజాకవి, సామాజిక సంస్కర్త యోగి వేమన జయంతి సందర్భంగా ఆయనకు ఘననివాళి అర్పిస్తున్నాను. కులమత భేదాలు, మూఢ నమ్మకాలను పారద్రోలేందుకు యోగి వేమన తన పద్యాల ద్వారా చేసిన కృషి ఈనాటి సమాజానికి ఎంతో ఉపయుక్తం. విశ్వదాభిరామ వినురవేమా అంటూ ఆయన చెప్పిన నీతి సూత్రాలు అనుసరణీయం. అలాంటి మహనీయుడి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడమంటే మనల్ని మనం సన్మార్గంలో నడిపించుకోవడమే' అని ట్వీట్?లో రాసుకొచ్చారు సీఎం.మరోవైపు.. వేమన జయంతి సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం గాండ్లపెంట మం డలం కటారుపల్లిలోని వేమన సమాధి వద్ద రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. వేలాది మంది విద్యార్థులు ఒకేసారి యోగి వేమన పద్యాలను పఠించి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. యోగి వేమన జయంతి కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు.

# శ్రీపంచమి వేళ విద్యార్థులకు గుడ్ న్యూస్ జస్ట్ చిన్న కండిషన్




**విజయవాడ, జనవరి 19:** పర్వదినాల మాసం. మాఘమాసం. జనవరి 23న మాఘ శుద్ధ పంచమి. ఈ శ్రీ పంచమిని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ రోజు భక్తులకు శ్రీ దుర్గమ్మవారు సరస్వతీ దేవి రూపంలో దర్శనం ఇవ్వనున్నారు. దీంతో ప్రధాన ఆలయంలో అమ్మవారి మూల స్వరూపానికి ప్రత్యేక అలంకరణతో పాటు, మహామండపం ఆరో అంత స్తులో ఉత్సవమూర్తిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఇక.. ఆరో అంతస్తులో దాదాపు 500 మంది విద్యార్థులకు ఉచిత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించనున్నారు.అలాగే. యాగశాలలో శ్రీ సరస్వతీ హోమం సహా పలు వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శ్రీ పంచమి రోజు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు సరస్వతీ దేవి రూపంలో అమ్మవారిని విద్యార్థులు ఉచిత దర్శనం చేసుకు నేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం విద్యార్థులకు పెన్ను, శక్తి కంకణం, అమ్మవారి ఫొటోతో పాటు 40 గ్రాముల లడ్డూ ప్రసాదాన్ని ఉచితంగా అందజేస్తామని దేవస్థానం ఉన్నతాధికారులు వెల్లడించారు.శుక్రవారం వచ్చే ఈ వసంత పంచమి రోజున. స్కూల్ యూనిఫామ్ ధరించి, గుర్తింపు కార్డుతో వచ్చే విద్యార్థులకే ఉచిత దర్శనానికి అనుమతిస్తామని ఆలయ అధికారులు వివరించారు. దీంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు ఇంద్రకీలాద్రికి తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.శ్రీ పంచమి వేళ తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రముఖ దేవాలయాల్లో అమ్మవారు సరస్వతీ రూపంలో దర్శనమివ్వనున్నారు. ఇక బాసర(నిర్మల్ జిల్లా), వర్గల్(సిద్ధిపేట జిల్లా) దేవాలయాలకు సైతం భక్తులు పోటెత్తనున్నారు. మరోవైపు.. నేటి నుంచి అంటే సోమవారం నుంచి శ్యామలా నవరాత్రులు ప్రారంభమయ్యాయి.

# రాజకీయ యాత్ర కాదు దేవుడి మొక్కు మాత్రమే: బండ్ల గణేష్



**హైదరాబాద్, జనవరి 19:** ప్రముఖ తెలుగు సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ 'సంకల్ప యాత్ర' పేరిట తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని తన సినిమా థియేటర్ నుంచి సోమవారం ఉదయం ఈ యాత్ర ప్రారంభమైంది. సుమారు 460 – 500 కిలోమీటర్ల మేర గణేష్ యాత్ర సాగనుంది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ. ఇది రాజకీయ యాత్ర కాదని.. దేవుడి మొక్కు మాత్రమే అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై అభిమానంతో నడిచి వెళ్తున్నానని.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆశీస్సు లతో ముందడుగు వేస్తున్నట్లు చెప్పారు.తాను మెగాస్టార్‌ను చూద్దామని సినీ ఇండస్ట్రీకి వచ్చానని.. అలాంటి చిరంజీవి సినిమా తన థియేటర్‌లో ఆడుతుండగా సంకల్ప యాత్ర మొదలు పెట్టినట్లు బండ్ల గణేష్ చెప్పారు. నాడు చంద్రబాబు అరెస్ట్ తనను ఎంతో బాధించిందని తెలిపారు. ఆయనకు బెయిల్ వస్తుందని, కోర్టు విచారణ ఉన్న ప్రతిసారీ సుప్రీంకోర్టులో ఉండేవాడినని గుర్తుచేశారు. అక్కడ ఉన్నప్పుడే ఆయన ఎలాంటి మచ్చలేకుండా విడుదల కావాలని ఏడుకొండల వాడికి మొక్కుకున్నానన్నారు.అనంతరం.. కేబీఆర్ పార్క్ వద్ద చంద్రబాబు కోసం మాట్లాడినట్లు గణేష్ చెప్పారు. ఐటీ వారందరితో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. జైలు నుంచి చంద్రబాబు జూలు విదిల్చిన సింహంలా బయటకు వచ్చారని.. తమలో ఉత్సాహాన్ని నింపారన్నారు. అందుకే నేడు మొక్కు తీర్చుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ యాత్ర తన ఒక్కడి అడుగు కాదని.. ప్రతి తెలుగువాడి అడుగని బండ్ల గణేష్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. గణేష్ యాత్ర విజయవంతం కావాలని నటుడు శివాజీ, టీడీపీ ఎంపీ అప్పలనాయుడు ఆకాంక్షించారు.కాగా. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ప్రస్తుత సీఎం చంద్రబాబు అరెస్ట్ అయినప్పుడు బండ్ల గణేష్ తీవ్రంగా బాధపడిన విషయం తెలిసిందే. తాజాగా చంద్రబాబు ఆ కేసు నుంచి ఆధార రహితంగా తేలి, జైలు నుంచి బయటకు వచ్చి మళ్లీ అధికారంలోకి రావడంతో ఆ మొక్కు తీర్చుకుంటున్నారు. ఇది పూర్తిగా భక్తి భావంతో చేస్తున్న యాత్ర అని, రాజకీయ యాత్ర కాదని బండ్ల గణేష్ స్పష్టం చేశారు.

# అమరావతి రెండో విడత భూసమీకరణలో మారిన ప్లాన్



అమరావతి రాజధాని కోసం ఏపీ ప్రభుత్వం రెండో విడత భూసమీకరణ చేపడుతున్న సంగతి తెలిసిందే. ఏడు గ్రామాల పరిధిలో 16,666 ఎకరాల భూమిని రెండో విడతలో సమీకరించనున్నారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించనుంది. అయితే తొలివిడతలో మాదిరిగా కాకుండా ఈసారి రైతులందరికీ ఒకేచోట రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించనున్నట్లు సమాచారం. అమరావతి కేపిటల్ రీజియన్ డెవలప్?మెంట్ అథారిటీ దిశగా ఆలోచనలు చేస్తున్నట్లు తెలిసింది. రెండో విడత ల్యాండ్ పూలింగ్?లో భూములు ఇచ్చే రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించేందుకు సీఆర్డీఏ సింగిల్ లేఅవుట్ అభివృద్ధి చేయనున్నట్లు సమాచారం.ఈ దిశగా సీఆర్డీఏ అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. త్వరలోనే ఈ ప్రతిపాదనకు ఆమోదం కోసం ప్రభుత్వానికి నివేదించనున్నారు. రాజధాని అమరావతి విస్తరణ ప్రణాళికల్లో భాగంగా ఏపీ ప్రభుత్వం రెండో విడత భూసమీకరణ చేపడుతోంది. తొలి దశలో రైతులకు ప్లాట్లు తిరిగి ఇచ్చేందుకు ప్రతి గ్రామంలో లేఅవుట్లను అభివృద్ధి చేశారు. రైతులు తమ గ్రామాల్లోనే రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించాలని పట్టుబట్టడంతో ప్రభుత్వం.. రాజధాని అమరావతి విస్తరణ ప్రణాళికల్లో భాగంగా ఏపీ ప్రభుత్వం రెండో విడత భూసమీకరణ చేపడుతున్న సంగతి తెలిసిందే. ఏడు గ్రామాల పరిధిలో భూమిని సమీకరించనున్నారు. ఇప్పటికే ప్రక్రియ కూడా మొదలైంది. మరోవైపు అమరావతి కోసం తొలివిడత భూసమీకరణ సమయంలో చేసిన విధంగా కాకుండా.. రెండో విడతలో భూములు ఇచ్చే రైతులకు ఒకేచోట రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించాలని సీఆర్డీఏ భావిస్తున్నట్లు సమాచారం. ఏడు గ్రామాల రైతులకు ఒకేచోట లేఅవుట్ అభివృద్ధి చేసి రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించే ఆలోచనలో సీఆర్డీఏ ఉన్నట్లు తెలిసింది.వారి గ్రామాల్లోనే లేఅవుట్లను అభివృద్ధి చేశారు.అయితే ఈ నిర్ణయంతో లేఅవుట్ల అభివృద్ధి తర్వాత ప్రభుత్వానికి లభించిన భూమి వేర్వేరు ప్రాంతాలలో ఉండిపోయింది. పెద్ద కేటాయింపులు చేయడానికి ఒకే చోట పెద్ద మొత్తంలో భూమి అందుబాటులో లేకపోవడం వల్ల ప్రభుత్వానికి సమస్యలు ఎదురయ్యాయి.మరోవైపు ఎక్కువ లేఅవుట్లు ఉండటం వల్ల ప్రతి లేఅవుట్‌కు ప్రత్యేక మౌలిక సదుపాయాలు అవసరమని, దీనివల్ల ఖర్చులు పెరుగుతాయని అధికారులు అభిప్రాయపడు తున్నారు. మరోవైపు ప్రతి గ్రామం నుంచి ఎక్కువ మంది శ్రామికులు ఉపాధి పనులకు హాజరయ్యేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ కూలీల కోసం కొత్తగా మరో సదుపాయం అందుబాటులోకి తెచ్చారు. ఉపాధి హామీ కూలీల కోసం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. 18002 001001 నంబరుతో ఉపాధి కూలీలు ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. సాధారణంగా ఉపాధి హామీ కూలీలకు(శ్రామికులు) పని ప్రదేశంలో కొన్ని వసతులు కల్పిస్తుం టారు. తాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు, పనిముట్లు, మౌలిక వసతులను నిబంధనల ప్రకారం కల్పించాల్సి ఉంటు ంది.అయితే కొన్నిచోట్ల క్షేత్రస్థాయిలో ఇది అమలు కావటం లేదు. ఈ నేపథ్యంలో పని ప్రదేశంలో వసతులు కల్పించకపోయినా, చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోయినా కూడా ఈ టోల్ ఫ్రీ నంబర్ ఉపయోగించి ఉపాధి కూలీలు ఫిర్యాదు చేయవచ్చు. అలాగే కొత్త జాబ్ కార్డుల జారీలోనూ ఏవైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేసేందుకు వీలవుతుందని అధికారులు చెప్తున్నారు. ఈ క్రమంలోనే రెండో విడతలో భూములు అప్పగించే రైతులకు ఒకేచోట లేఅవుట్ అభివృద్ధి చేసి.. అందులోనే రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించే ఆలోచన లు చేస్తున్నారు. మరోవైపు ఒకే చోట ప్లాట్లు కేటాయించడం వల్ల ప్రభుత్వం సేకరించిన భూములు ఏకీకృతం అవుతాయని, అంతర్జాతీయ విమానాశ్రయం, ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వంటి ప్రాజెక్టులకు కేటాయించడానికి అనుకూలంగా ఉంటాయని సీఆర్డీఏ అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్టులకు ఒకే చోట భారీ భూమి అవసరమని అధికారులు చెప్తున్నారుమరోవైపు అభివృద్ధి చేసిన ప్లాట్లను వెంటనే అప్పగించాలని రైతులు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో.. ఒకే లేఅవుట్?ను అభివృద్ధి చేస్తే పనులు త్వరగా పూర్తి చేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. త్వరలోనే ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ముందు ఉంచేందుకు సీఆర్డీఏ అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు.

# విజయవాడ - హైదరాబాద్ హైవేపై భారీ రద్దీ



**ఎన్టీఆర్ జిల్లా, జనవరి 19:** సంక్రాంతి సెలవులు ముగిశాయి. పండగ కోసం సొంతూళ్లకు వెళ్లిన ప్రజలు హైదరాబాద్‌కు తిరుగు పయనమయ్యారు. దీంతో విజయవాడ – హైదరాబాద్ జాతీయ రహదారి(చీ౦–65) వాహనాలతో రద్దీగా మారింది. ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం వద్ద వాహన రద్దీ నెలకొనడంతో.. వాహనాలు క్యూ కట్టాయి. ఈ మేరకు పోలీసులు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు. భారీ వాహనాలను హనుమాన్ జంక్షన్ వద్ద నూజివీడు, మైలవరం మార్గం ద్వారా హైదరాబాద్ వైపు మళ్లిస్తున్నారు. దీని వల్ల మెయిన్ హైవేలో రద్దీ కొంత మేర తగ్గే అవకాశం ఉంది.కాగా.. సంక్రాంతి పండుగ కోసం స్వగ్రామాలకు వెళ్లే సమయంలోనూ ఈ రహదారిపై భారీ రద్దీ నెలకొన్న విషయం తెలిసిందే. హైదరాబాద్ నుంచి ఏపీ వైపు వెళ్లే వాహనాలతో పంతంగి, చౌటుప్పల్ టోల్ గేట్ల వద్ద రద్దీ కారణంగా వాహనాలు ఆలస్యంగా నడిచాయి. ఇప్పుడు సొంతూళ్ల నుంచి హైదరాబాద్?కు తిరిగొచ్చే సందర్భంలో రద్దీ మరింత పెరిగింది. ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, కంచికచర్ల వంటి చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు అదనపు సిబ్బందిని, డైవర్షన్లు అమలుచేసి సాఫీగా ప్రయాణం కొనసాగేలా చర్యలు చేపట్టారు. అలాగే ప్రయాణికులు ఓపికగా ఉండాలని, రద్దీ ఎక్కువగా ఉన్న చోట్ల వేగం తగ్గించి, సురక్షితంగా ప్రయాణం చేయాలని సూచిస్తున్నారు.

# బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్



**ఢిల్లీ, జనవరి19:** భారతీయ జనతా పార్టీ చరిత్రలో సరికొత్త అధ్యాయం ప్రారంభం కానుంది. పార్టీ అధ్యక్షుడిగా అత్యంత పిన్న వయస్కుడైన నేత నితిన్ నబీన్ ఎంపికైన సంగతి తెలిసిందే. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ (మంగళవారం) ప్రమాణ స్వీకరించనున్నారు. ఢిల్లీలో ఈ కార్యక్రమా నికి సంబంధించిన ఏర్పాట్లను బీజేపీ నేతలు చేస్తున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడికగా నితీన్ ఎంపిక చేయడంతో పార్టీ సంస్థాగత నిర్మాణంతో పాటు, ప్రధాని మోదీ మంత్రివర్గంలోనూ భారీ మార్పులు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో 2029 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, 55 ఏళ్ల లోపు వయసున్న నేతలకు జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించబోతున్నారని సమాచారం. ప్రస్తుతం నితీన్ నబీన్ బిహార్ రాష్ట్ర బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పని చేస్తున్నారు.

# వైసిపి అనేక అక్రమాలకు పాల్పడింది



**ఢిల్లీ, జనవరి19:** ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు పూర్ణచంద్ర మాధవ్ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన తాజా ట్వీట్‌పై స్పందించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం ఎన్నో అక్రమాలకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. అవినీతికి కేవలం లిక్కర్ స్కామ్ మాత్రమే ఉదాహరణ కాదని, అనేక రంగాల్లో అవకతవకలు జరిగాయని మాధవ్ విమర్శించారు. అక్రమాలకు పాల్పడిన వారెవరైనా తప్పించుకోలేరని, వారికి తప్పక శిక్ష పడుతుందని ఆయన స్పష్టం చేశారు.మాధవ్ మాట్లాడుతూ, ప్రస్తుతం పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటోందని, రాబోయే రోజుల్లో ఏపీ రాజకీయాల్లో సంచలన పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని చెప్పారు. అవినీతి వ్యవహారాల్లో పాల్గొన్న వారిపై చట్టం నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. దీనిపై విజ్ఞప్తి చేసిన విజయసాయిరెడ్డి ట్వీట్?కు తాను ఇస్తున్న సమాధానం ఇదేనని మాధవ్ అన్నారు.అదనంగా, భాజపా అంతర్గత వ్యవహారాలపై మాట్లాడుతూ, పార్టీ రీతినుసారం మూడేళ్లకొకసారి జాతీయ అధ్యక్షుడు మారే సంప్రదాయం ఉందని వివరించారు. పార్టీ కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చేది బీజేపీయేనని, అందుకే దేశవ్యాప్తంగా పార్టీకి ప్రత్యేక గుర్తింపు ఉన్నదని చెప్పారు. జాతీయ అధ్యక్షుడి ఎన్నిక నేపథ్యంలోనే తాము ఢిల్లీకి వచ్చినట్టు తెలిపారు.నూతన జాతీయ అధ్యక్షుడి ఎన్నిక కోసం నామినేషన్ దాఖలు ప్రక్రియ కొనసాగుతోందని మాధవ్ స్పష్టం చేశారు. నితిన్ నబీన్?కు మద్దతుగా ఏపీ బీజేపీ తరఫున రెండు సెట్ల నామినేషన్ పత్రాలు వేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో సెట్లో 20 మంది సభ్యులు ఉన్నారని వివరించారు. సాయంత్రం 4 గంటల వరకు నామినేషన్ల దాఖలు, 4 నుండి 6 వరకు ఉపసంహరణ, అనంతరం సాయంత్రం 6 గంటలకు పార్టీ అధిష్ఠానం అధ్యక్షుడి పేరును ప్రకటించనున్నట్లు చెప్పారు. ఏకగ్రీవం అయితే ముందుగానే ఫలితం రావచ్చని సూచించారు. విజయసాయిరెడ్డి చేసిన ట్వీట్ వైసీపీ కోటరీను పరోక్షంగా టార్గెట్ చేసినట్లు భావిస్తున్న నేపథ్యం మధ్య, మాధవ్ చేసిన ఈ వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త చర్చలకు దారితీస్తున్నాయి.

# ప్రేమ పేరుతో మోసం ఆ పోలీస్ ఆఫీసర్‌కు పదేళ్ల శిక్ష

**గుంటూరు జిల్లా, జనవరి 19:** ప్రేమ పేరుతో మోసానికి పాల్పడిన ఓ ఎస్?ఐ కేసులో జిల్లా కోర్టు తీర్పునిచ్చింది. యువతిని ప్రేమించానంటూ నమ్మించి మోసం చేసిన ఎస్?ఐ రవితేజకు న్యాయస్థానం పదేళ్ల జైలు శిక్ష విధించింది. గుంటూరు జిల్లాలోని నగరంపాలెం పోలీస్ స్టేషన్?లో ఎసచవతీతీచగా విధులు నిర్వహిస్తున్న రవితేజ ఓ యువతిని ప్రేమించినట్టు నటించి మోసం చేశాడు. ఆమెను లైంగికంగా దాడి చేశారని ఆరోపణలు వచ్చాయి. ఈ కేసును విచారించిన 4వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు నిందితుడైన ఎసచవతీతీచకి పదేళ్ల శిక్ష విధించింది. ప్రస్తుతం.. రవితేజ అమృతలూరు పీఎస్?లో ఎసచవతీతీచగా ఉన్నారు. జిల్లా కోర్టు ఇచ్చిన ఈ తీర్పు సంచలనంగా మారింది.ఇదీ ఘటన.2023లో ఎస్?ఐ రవితేజపై ఓ యువతి నగరపాలెం పోలీస్?స్టేషన్?లో ఫిర్యాదు చేసింది. తనను రవితేజ ప్రేమించాడని, పెళ్లి చేసుకోమంటే నిరాకరించి మోసం చేశాడని ఫిర్యాదులో పేర్కొంది. ఏడాదిన్నరగా రవితేజతో పరిచయం ఉందని, పలుమార్లు అతడి అపార్ట్?మెంట్?కు కూడా తీసుకెళ్లినట్లు ఆమె చెప్పింది. దీంతో పోలీసులు ఎసచవతీతీచపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతో పాటు అత్యాచార కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ఆ ఎస్?ఐ విధులకు రాకపోవడంతో ఉన్నతాధికారులు ఈ అంశాన్ని సీరియస్??గా తీసుకుని.. అతణ్ని సస్పెండ్ చేశారు.యువతి ఫిర్యాదు చేసినప్పటి నుంచి ఎస్?ఐ, అతని కుటుంబ సభ్యులు బెదిరింపులకు పాల్పడినట్లు యువతి వాపోయింది. అయితే.. ఈ వ్యవహారంపై స్పందించిన .. తాను ఎవరినీ మోసం చేయలేదని, యువతితో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశాడు.

TGTEL/25/A4111
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY

# ప్రజాస్వామ్య పాలన, ఎన్నికల పద్ధతులపై చర్చ




**ఢిల్లీ :** జనవరి 21-23 వరకు భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఇండియా ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ (ఐఐసీడీఈఎం)-2026 జరగనుంది. ఈ సదస్సులో 70కి పైగా దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారు. ఢిల్లీలోని భారత్ మండపంలో మూడు రోజుల పాటు జరగనున్న ఐఐసీడీఈఎం కార్యక్రమం ద్వారా ప్రజాస్వామ్య పాలన, ఎన్నికల పద్ధతులపై జరిగే చర్చలో ప్రపంచ పటంలో భారత్ కేంద్ర బిందువుగా నిలవనుంది. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదలైంది.పత్రికా ప్రకటన ప్రకారం, ప్రజాస్వామ్యం, ఎన్నికల నిర్వహణ రంగంలో భారత్ నిర్వహించే అతిపెద్ద ప్రపంచ సదస్సుగా ఐఐసీడీఈఎం- 2026 నిలవనుంది. ప్రపంచవ్యాప్తంగా 70కి పైగా దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న దాదాపు 100 మంది అంతర్జాతీయ ప్రతినిధులు, ఇంటర్నేషనల్ సంస్థల ప్రతినిధులు, భారత్‌లోని విదేశీ రాయబార కార్యాలయాల ప్రతినిధులు, అలాగే ఎన్నికల రంగంలోని విద్యావేత్తలు, నిపుణులు ఈ సదస్సులో పాల్గొంటారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్నికల నిర్వహణ సంస్థలు (ఈఎంబీ) మధ్య ఆలోచనలు, ఉత్తమ పద్ధతులు, ఆవిష్కరణల మార్పిడిని సులభతరం చేయడం ఈ సదస్సు ప్రధాన లక్ష్యం.

# న్యూఢిల్లీలో బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్ సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, జనవరి 19:** ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలో రాష్ట్రంలో అనేక సంచలనాలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. లిక్కర్ అవినీతి మాత్రమే కాదు.. గత ప్రభుత్వం అనేక అరాచకాలు చేసిందని విమర్శిం చారు. అక్రమార్కులకు తప్పకుండా శిక్ష పడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం పెద్దఎత్తున చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ట్వీట్?పై ఏపీ చీఫ్ మాధవ్? పైవిధంగా స్పందించారు.మాధవ్ మాట్లాడుతూ.. మూడేళ్లకు ఒక్కసారి బీజేపీ జాతీయ అధ్యక్షుడు మారుతూ ఉంటారని చెప్పారు. కార్యకర్తలను గుర్తించే పార్టీ బీజేపీ అని..ఈ పార్టీకి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. నితిన్ నబీన్?కు మద్దతు తెలుపుతూ ఏపీ బీజేపీ తరఫున రెండుసెట్ల నామినేషన్ పత్రాలు వేస్తున్నామన్నారు. మంగళవారం బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపిక జరగనుందని తెలిపారు.పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక నేపథ్యంలో తాము ఢిల్లీకి వచ్చామని మాధవ్ వివరించారు. తామంతా కలిసి నేడు నితిన్ నబీన్?కు మద్దతు తెలుపుతూ నామినేషన్ వేస్తామన్నారు. 20 మందితో రెండు సెట్లు నామినేషన్లు దాఖలు చేస్తున్నామని ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ తెలిపారు

# అప్పుడే గొప్ప దేశాలు నిర్మాణమవుతాయి



**న్యూఢిల్లీ, జనవరి 19:** ప్రజలు వారి అభిప్రాయాలు, భావాలను వ్యక్తపరిచి వాటి కోసం పోరాడినప్పుడే గొప్ప దేశాలు నిర్మితమవుతాయన్నారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. కానీ ప్రజలు తాము నమ్మిన విషయాన్ని బయటకు చెప్పే ధైర్యం లేదని చెప్పారు. కేరళ కాంగ్రెస్? ప్రకటించిన ప్రియదర్శిని సాహిత్య అవార్డును ప్రముఖ రచయిత్రి డాక్టర్ ఎమ్? లీలావతికి ప్రదానం చేశారు రాహుల్. కొచ్చిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్?, ఈ మేరకు వ్యాఖ్యానించారు."దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలను గమనిస్తే అందరూ ఏదో ఒకదాన్ని విశ్వసిస్తున్నారు. కానీ, వారు నమ్మే విషయాన్ని బయటకు చెప్పే ధైర్యం లేదు. గొప్ప దేశాలు మౌనంతో నిర్మాణం కాలేవు. ప్రజలు వారి అభిప్రాయాలు, భావాలను వ్యక్తపరిచి వాటి కోసం పోరాడినప్పుడే గొప్ప దేశాలు, గొప్ప ప్రజలు నిర్మితమవుతాయి. ప్రస్తుత మౌన సంస్కృతిలో నాకు దక్కాల్సింది లభిస్తున్నంత కాలం ఏమి జరిగినా పర్వాలేదనే దురాశ భావన ఇమిడి ఉంది. ప్రజలు అవమానాలు, హత్యలకు గురవడాన్ని చూస్తున్నాను. " అని రాహుల్ గాంధీ అన్నారు.

# ప్రీ-వెడ్డింగ్‌లో ఫుడ్ పాయిజనింగ్ 125 మందికి అస్వస్థత



**మహారాష్ట్ర :** మహారాష్ట్రలోని థానే జిల్లా కల్యాణ్ ప్రాంతంలో జరిగిన ప్రీ-వెడ్డింగ్(హల్దీ) కార్యక్రమం విషాదంగా మారింది. విందులో వడ్డించిన ఆహారం తిన్న తర్వాత సుమారు 125 మందికి ఫుడ్ పాయిజనింగ్ లక్షణాలు కనిపించాయి. వారందరికీ ఒక్కసారిగా వాంతులు, కడుపునొప్పి, వికారం రావడంతో వేడుకలో కలకలం రేగింది.బాధితులను వెంటనే సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. చికిత్స అనంతరం చాలామంది పరిస్థితి నిలకడగా ఉండటంతో ప్రాథమిక చికిత్స అనంతరం డిశ్చార్జ్ చేసినట్టు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.కార్యక్రమానికి ఆహార పదార్థాలు సరఫరా చేసిన క్యాటరింగ్ సర్వీస్ నిర్వాహకులను విచారిస్తున్నట్లు సమాచారం. ఆహార నమూనాలను ల్యాబ్?కు పంపించి ఫుడ్ పాయిజనింగ్?కు గల కారణాలను నిర్ధారించే ప్రయత్నాలు చేస్తున్నారు.

# కరూర్ తొక్కిసలాట కేసులో సీబీఐ విచారణ వేగవంతం



**ఢిల్లీ :** తమిళనాడులో గత ఏడాది చోటుచేసుకున్న కరూర్ తొక్కిసలాట ఘటనపై సీబీఐ దర్యాప్తు మరింత వేగం పుంజుకుంది. ఈ విషాద ఘటనకు సంబంధించి టీవీకే (తమిళగ వెట్రి కజగం) చీఫ్ విజయ్ సోమవారం మరోసారి సీబీఐ ఎదుట హాజరయ్యారు. 41 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన నేపథ్యంలో, బాధ్యతలు, నిర్వహణ లోపాలు, భద్రతా వైఫల్యాలపై సీబీఐ లోతైన విచారణ చేపట్టింది. గత ఏడాది సెప్టెంబర్ 27న తమిళనాడులోని కరూర్ జిల్లాలో జరిగిన రాజకీయ ప్రచార సభలో విజయ్ ప్రసంగించేందుకు వచ్చిన సమయంలో భారీగా ప్రజలు తరలివచ్చారు. ఒక్కసారిగా జనసమూహం అదుపు తప్పడంతో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు.ఈ ఘటన జనసమూహ నిర్వహణ, పోలీసు మరియు పరిపాలనా సంసిద్ధతపై తీవ్ర ప్రశ్నలను లేవనెత్తింది. ఈ కేసు దర్యాప్తును రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలోని పర్యవేక్షక కమిటీ పర్యవేక్షిస్తోంది. కమిటీ సూచనల మేరకు సీబీఐ బాధ్యతల నిర్ణయం, ప్రణాళికా వైఫల్యాలు, ఘోర విషాదానికి దారితీసిన సంఘటనల క్రమంపై దృష్టి సారిస్తూ విచారణను ముమ్మరం చేసింది.దర్యాప్తులో భాగంగా ఇప్పటికే టీవీకే పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు, కార్యకర్తలను సీబీఐ విచారించింది. పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, ఎన్నికల నిర్వహణ విభాగం ప్రధాన కార్యదర్శి ఆధవ్ అర్జున్, జాయింట్ జనరల్ సెక్రటరీ నిర్మల్ కుమార్, కరూర్ జిల్లా కార్యదర్శి మథియజగన్ సహా కీలక నేతల వాంగ్మూలాలను నమోదు చేసింది. సభ నిర్వహణ ఎవరి ఆధ్వర్యంలో జరిగింది, ముందస్తు ప్రణాళికలు ఎలా చేపట్టారు, భద్రతా చర్యలు తగిన స్థాయిలో ఉన్నాయా లేదా అనే అంశాలపై సీబీఐ వివరంగా ప్రశ్నించింది.ఈ విచారణల అనంతరం, ఈ కేసుకు సంబంధించి విజయ్ పాత్రపై స్పష్టత కోసం సీబీఐ ఆయనను ఢిల్లీ కి రావాలని సమన్లు జారీ చేసింది. ఆ మేరకు ఈ నెల 12న ఉదయం 11 గంటలకు విజయ్ సీబీఐ కార్యాలయంలో హాజరయ్యారు. దాదాపు ఏడు గంటల పాటు ఆయనను ప్రశ్నించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. కరూర్ తొక్కిసలాట ఘటనలో నిజాలు బయటకు రావాలన్న డిమాండ్?తో బాధిత కుటుంబాలు న్యాయం కోసం ఎదురుచూస్తున్న వేళ, సీబీఐ దర్యాప్తు కీలక మలుపు తిరిగే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కేసులో తదుపరి చర్యలు, బాధ్యులపై తీసుకునే నిర్ణయాలు రాజకీయ వర్గాల్లోనూ ఆసక్తిగా మారాయి.

# పేదల ఆకలి తీర్చేదాకా నేను జీతం తీసుకోను



**రాజస్థాన్ :** ప్రభుత్వ ఉద్యోగులమైన మనకు జీతం పది రోజులు ఆలస్యమైతేనే ఎన్నో ఇబ్బందులు పడతాం. మరి ఒక్క పూట తిండి కోసం, పింఛను కోసం ఎదురు చూసే పేదల పరిస్థితి ఏమిటి?".. ఈ ఒక్క ప్రశ్న ఇప్పుడు రాజస్థాన్‌లోని రాజ్‌సమండ్ జిల్లా యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తోంది. ఈ మాట అన్నది సాక్షాత్తూ ఆ జిల్లా కలెక్టర్ అరుణ్ కుమార్ హసిజా. తన జిల్లాలో నిరుపేదలు అందరికీ ప్రభుత్వ పథకాలు అందే వరకు తాను జీతం తీసుకోనని ఆయన తీసుకున్న నిర్ణయం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.పేదరికంపై కలెక్టర్ పోరురాజ్‌సమండ్ జిల్లా లో సుమారు 30 వేల మంది అత్యంత పేద ప్రజలు ఉన్నారని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. వీరి కోసం ప్రభుత్వం అనేక పథకాలు రూపొందించినప్పటికీ.. క్షేత్రస్థాయిలో సరైన పర్యవేక్షణ లేక లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఈ పరిస్థితిని గమనించిన కలెక్టర్ అరుణ్ కుమార్.. మూడు కీలక పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. లబ్ధిదారులకు ఇవన్నీ పూర్తిగా అందేవరకు తాను జీతం కూడా తీసుకోనని ప్రతినబూనారు. ముఖ్యంగా జాతీయ ఆహార భద్రతా చట్టం కింద నిరుపేదలకు ఉచితంగా గోధుమలు, రేషన్ అందించడం, తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లలను గుర్తించి వారి చదువు, సంక్షేమం కోసం ఆర్థిక సాయం అందించడం, వితంతువులు, వృద్ధులు, వికలాంగులకు సకాలంలో పింఛన్లు అందేలా చూడటం. ఇవన్నీ చేశాకే ఆయన తన జీతాన్ని తీసుకుంటానని చెప్పారు.కలెక్టర్ హెచ్చరికతో కదిలిన యంత్రాంగం.లబ్ధిదారుల నమోదు ప్రక్రియలో జరుగుతున్న జాప్యంపై కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కేవలం మాటలతో సరిపెట్టకుండా.. "పథకాల నమోదు వంద శాతం పూర్తయ్యే దాకా నా జనవరి నెల జీతం ప్రాసెస్ చేయవద్దు" అని అకౌంటెంట్?ను ఆదేశించి తన చిత్తశుద్ధిని చాటుకున్నారు. కలెక్టర్ తన సొంత జీతాన్నే పణంగా పెట్టడంతో జిల్లా అధికారులు అప్రమత్తం అయ్యారు. ఫలితంగా కేవలం కొద్ది రోజుల్లోనే పింఛన్ల పథకం కింద 1,90,440 మంది పేర్లను అధికారులు నమోదు చేశారు. పెండింగ్?లో ఉన్న ధ్రువీకరణ పత్రాలను ఈ నెలాఖరులోగా పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నారు.ఇదే మొదటిసారి కాదు.అరుణ్ కుమార్ ఇలా వినూత్నంగా నిర్ణయాలు తీసుకోవడం ఇదే మొదటిసారి కాదని స్థానిక అధికారులు చెబుతున్నారు. గతంలోనూ రైతులు, సామాన్యుల సమస్యల పరిష్కారం కోసం ఆయన పలు మార్లు వినూత్న పద్ధతులను పాటించి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఒక ఉన్నత అధికారి ఇలా పేదల కోసం తన వేతనాన్ని వదులుకోవడానికి సిద్ధపడటం ప్రతీ ఒక్కరి హృదయాన్ని కదలిస్తోంది.

# ముంబై మేయర్ పీఠంపై షిండే సేన పట్టు
## రిసార్టులోనే లీడర్‌ను ఎన్నుకోనున్న కార్పొరేటర్లు



**ముంబై :** ఆసియాలోనే అత్యంత ధనిక కార్పొరేషన్ అయిన బృహన్ ముంబై కార్పొరేషన్ ఎన్నికలు పూర్తి అయినా.. మేయర్ పీఠం చిక్కుముడి మాత్రం వీడటం లేదు. ఈ బీఎంసీ ఎన్నికల్లో బీజేపీ, షిండే శివసేన నేతృత్వంలోని మహాయుతి కూటమి 118 స్థానాలు గెలుచుకున్న సంగతి తెలిసిందే. మేయర్ పీఠం కోసం కావాల్సిన మేజిక్ ఫిగర్ 114 కాగా.. ఇప్పుడు షిండే శివసేన కింగ్ మేకర్‌గా మారింది. ఈ నేపథ్యంలోనే తమ 29 మంది కార్పొరేటర్లను ఏ పార్టీ లాక్కోకుండా ఉండేందుకు వారిని మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆ పార్టీ అధినేత ఏక్?నాథ్ షిండే ముంబైలోని ఫైవ్ స్టార్ హోటల్?కు తరలించి క్యాంప్ రాజకీయాలకు తెరతీశారు. ఈ క్రమంలోనే నేడు వారి గ్రూప్ లీడర్?ను ప్రకటించడంతో పాటు.. కావాల్సిన డాక్యుమెంటరీ పనులను పూర్తి చేస్తున్నారు.బీజేపీతో పొత్తులో భాగంగా దశాబ్దాలుగా ఉన్న సంప్రదాయం ప్రకారం.. మేయర్ పీఠం తనకే దక్కాలని ఏక్?నాథ్ షిండే పట్టుబడుతుండగా.. ఇదే ఇప్పుడు ముంబై రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. ప్రత్యర్థి పార్టీల నుంచి తమ కార్పొరేటర్లకు ప్రలోభాలు ఎదురుకాకుండా ఉండేందుకు.. షిండే సేన ఈ రిసార్ట్ రాజకీయాలను చేస్తోంది. 29 మంది కార్పొరేటర్లను కేవలం హోటల్‌కు తరలించడమే కాకుండా.. వారి నుంచి అవసరమైన అఫిడవిట్లు, డాక్యుమెంటరీ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని నిర్ణయించారు. దాని వల్ల టెక్నికల్‌గా ఎలాంటి అనర్హత వేటు పడకుండా.. ఫిరాయింపులకు అవకాశం లేకుండా జాగ్రత్త పడుతున్నారు.రేసులో ముగ్గురు కీలక నేతలుఇక షిండే శివసేన కార్పొరేటర్ల గ్రూప్ లీడర్‌ను ప్రకటించే అవకాశం ఉంది. ఈ రేసులో అనుభవజ్ఞులైన మహిళా నేతలు యామినీ జాదవ్, తృష్ణా విశ్వాస్ రావుతో పాటు యువ నేత అమేయ ఘోలే పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిలో ఒకరికి మేయర్ లేదా స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ వంటి కీలక పదవులు దక్కే అవకాశం ఉంది.మేయర్ పీఠంపై పట్టుముంబై బీఎంసీలో దశాబ్దాలుగా శివసేన పార్టీకి చెందిన వారే మేయర్ ఉంటున్నారు. ఇప్పుడు బీజేపీ 89 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ.. షిండే సేన మద్దతు లేకుండా మేయర్ పీఠం దక్కించుకోవడం అసాధ్యంగా కనిపిస్తోంది. తానే అసలైన శివసేన అని నిరూపించుకోవడానికి ఏక్??నాథ్ షిండే తన పార్టీకే మేయర్ పదవి ఇవ్వాలని బీజేపీపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తున్నారు. మరోవైపు.. తమ పార్టీకి చెందిన కార్పొరేటర్ ఎప్పుడూ ముంబై మేయర్ కాలేదని.. ఈసారి ఆ అవకాశం తమకే ఇవ్వాలని బీజేపీ పట్టుబడుతోంది. దీంతో ఈ ప్రతిష్ఠంభన వీడటం లేదు.

# ఉన్నావ్ అత్యాచార కేసులో హైకోర్టు కీలక తీర్పు



**ఢిల్లీ, జనవరి19:** 2017లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఉన్నావ్ జిల్లాలో జరిగిన సంచలనాత్మక అత్యాచార కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో దోషిగా తేలిన మాజీ ఎమ్మెల్యే కుల్దీప్ సెంగార్? వేసిన పిటిషన్ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. తనకు విధించిన పదేళ్ల జైలుశిక్షను నిలిపి వేయాలంటూ ఢిల్లీ హైకోర్టులో సెంగార్ పిటిషన్ వేశాడు. దీనిపై సోమవారం విచారణ చేపట్టిన ఢిల్లీ న్యాయస్థానం.. ఆ పిటిషన్ను కొట్టివేసింది. 'రిలీఫ్ మంజూరు చేయడానికి నిందితుని తరఫు న్యాయవాదులు ఎలాంటి కారణాలూ చూపలేదు. శిక్షను నిలిపివేయాలని కోరుతూ దాఖలు చేసిన దరఖాస్తును తిరస్కరిస్తున్నాం' అని జస్టిస్ రవీందర్ దుడేజా స్పష్టం చేశారు. ఉన్నావ్ బాధితురాలి తండ్రి మృతి కేసులో ట్రయల్ కోర్టు 2020 మార్చి 13న సెంగార్‌కు పదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 లక్షల జరిమానా విధించింది. ఒక కుటుంబానికి ఆధారమైన వ్యక్తిని హతమార్చినందుకు దోషి విషయంలో ఎలాంటి సానుభూతీ చూపలేమని న్యాయస్థానం పేర్కొంది. ఈ కేసులో కుల్దీప్ సెంగార్ సోదరుడు అతుల్ సింగ్ సెంగార్‌తో పాటు మరో ఐదుగురికీ పదేళ్ల జైలు శిక్ష విధించింది న్యాయస్థానం. సెంగార్ అండతో పోలీసులు.. బాధితురాలి తండ్రిని హింసించారు. చివరకు ఆయన.. 2018 ఏప్రిల్ 9న మరణించాడు.

# రష్యా నుంచి గ్రీన్‌లాండ్‌కు విముక్తి కల్పిస్తాం: వైట్‌హౌస్ ప్రకటన



**గ్రీన్‌లాండ్ :** నాటో కూటమిలో చీలిక క్రమంగా పెరుగుతోంది. డెన్మార్క్ దేశంలోని గ్రీన్‌లాండ్ ద్వీపంపై అమెరికా వైట్?హౌస్ సంచలన ప్రకటన విడుదల చేసింది. ఇక రష్యా ముప్పు నుంచి గ్రీన్‌లాండ్‌కు విముక్తిని కల్పిస్తామని వెల్లడించింది. రష్యా నుంచి గ్రీన్‌లాండ్‌కు ముప్పు ఉందని గత 20 ఏళ్లుగా నాటో కూటమి చెబుతున్నా డెన్మార్క్ పట్టించుకోలేదని ఆరోపించింది. గ్రీన్‌లాండ్ భద్రత కోసం ఇప్పటిదాకా డెన్మార్క్ ఏమీ చేయలేకపోయిందని వైట్‌హౌస్ పేర్కొంది. ఇక గ్రీన్‌లాండ్‌కు భద్రత కల్పించే సమయం వచ్చేసిందని, ఆ పనిని చేస్తామని స్పష్టం చేసింది. ఈమేరకు సందేశంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ట్వీట్ క్లిప్పింగ్‌తో వైట్‌హౌస్ సోమవారం ఉదయం ఈ ట్వీట్ చేసింది. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో సోమవారం నుంచి జనవరి 23 వరకు జరగనున్న ప్రపంచ ఆర్థిక ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సదస్సు సందర్భంగా ట్రంప్‌తో నాటో సెక్రెటరీ జనరల్ మార్క్ ర్యూట్ భేటీ కానున్న వేళ వైట్‌హౌస్ ప్రకటన ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.గ్రీన్‌లాండ్‌ను అమెరికా తీసుకుంటామంటే కుదరదు : ఐరోపా దేశాలుడెన్మార్క్‌లోని గ్రీన్‌లాండ్ ద్వీపం తమ వ్యూహాత్మక ఆర్థిక, భద్రతా ప్రయోజనాలకు ముఖ్యమైందని, దాన్ని అమెరికా తీసుకుంటామంటే కుదరదని ఐరోపా దేశాలు వాదిస్తున్నాయి. గ్రీన్‌లాండ్ ముమ్మాటికీ డెన్మార్క్ దేశ భూభాగమే అని అవి తేల్చి చెబుతున్నాయి. ఈవిషయంలో మిత్రదేశం డెన్మార్క్‌కు అండగా నిలుస్తామని అంటున్నాయి. ఈమేరకు డెన్మార్క్, ఫిన్‌లాండ్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్, నార్వే, స్వీడన్, యూకే, జర్మనీ ఇప్పటికే ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. ఇటీవలే గ్రీన్?లాండ్?లో డెన్మార్క్?- ఐరోపా దేశాలు కలిసి నిర్వహించిన ఆర్కిటిక్ ఎండ్యూరన్స్ సంయుక్త సైనిక విన్యాసాలు ఏ దేశాన్నీ హెచ్చరించేందుకు కానే కాదని తేల్చి చెప్పాయి. కేవలం డెన్మార్క్, గ్రీన్‌లాండ్ ప్రజలకు పూర్తి సంఘీభావంగా నిలిచేందుకే ఆ విన్యాసాలు చేసినట్లు 8 ఐరోపా దేశాలు స్పష్టం చేశాయి.ఆ 8 ఐరోపా దేశాలపై సుంకాలు : ట్రంప్‌గ్రీన్‌లాండ్‌పై ఐరోపా దేశాల సంయుక్త ప్రకటన విని అగ్గి మీద గుగ్గిలమైన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక ప్రకటన చేశారు. గ్రీన్‌లాండ్‌ను అమెరికా స్వాధీనం చేసుకునేందుకు అంగీకారం తెలిపే వరకు ఆ 8 ఐరోపా దేశాలపై దిగుమతి సుంకాలను విధిస్తామని ట్రంప్ వెల్లడించారు. గ్రీన్?లాండ్ విషయంలో అమెరికాతో విభేదిస్తే 2026 ఫిబ్రవరి 1 నుంచి ఆ ఎనిమిది ఈయూ దేశాలపై 10 శాతం సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. ఈ సుంకాలు 2026 జూన్ 1 నుంచి 25 శాతానికి పెరుగుతాయన్నారు. ఒకవేళ గ్రీన్‌లాండ్‌పై తమతో ఒప్పందానికి డెన్మార్క్ అంగీకరించకుంటే, తామే గ్రీన్‌లాండ్?ను తీసుకుంటామని ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. అమెరికా జాతీయ ప్రయోజనాల పరిరక్షణ కోసం గ్రీన్‌లాండ్‌ను చైనా, రష్యాల బారి నుంచి కాపాడాల్సిన అవసరం ఉందన్నారు.

# అవినీతి బురదలో పాలకులు !




ప్రత్యేక తెలంగాణతో దగాపడ్డది ఇరు రాష్ట్రాల ప్రజలే అని నిత్యం చెప్పుకోవాల్సిందే. ఇక్కడ తెలంగాణ ప్రజలు, అక్కడ ఆంధ్రా ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. రాజకీయ నేతలు బాగుపడ్డారు. ఇంకా బాగుడడానికి కావాల్సిన ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రత్యేకించిం తెలంగాణలో పదేళ్ల పాలనా కాలంలో బిఆర్‌ఎస్ చేయని అవినీతి లేదు. చివరకు అప్పులు చేసి కుప్పగా మార్చారు. ఎదురుదాడి విమర్శలతో రాజకీయాలు నెరుపుతున్నారు. ఎపిలో కూడా జగన్ అరాచకీయం తారాస్థాయికి చేరింది. ఐదేళ్లలోనే ఎపి గందరగోళంలోకి నెట్టబడింది. ఇప్పుడు చేసిన అప్పులను తీర్చే బదులు ఇరు రాష్ట్రాల్లో మళ్లీ అప్పులు చేస్తున్నారే తప్ప ఆర్థిక క్రమశిక్షణ పాటించడం లేదు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు రెండేళ్లలోనే బిఆర్‌ఎస్ ను మించి సాగుతున్నాయి. మంత్రులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఎవరికి వారు సొంత ఖాతాలు తెరిచారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. తాజాగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కపై వచ్చిన ఆరోపణలు కంపు లేపాయి. దీంతో సింగరేణి నైనీ బొగ్గు టెండర్ల ప్రక్రియ రద్దయ్యింది. ఇక్కడే మరిన్ని అనుమానాలు కలుగుతున్నాయి. అవినీతి లేకుంటే టెండర్లు ఎందుకు రద్దు చేశారో చెప్పాలి. తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు నానాటికీ తీసికట్టు అన్నట్లుగా తయారయ్యాయి. నిత్యం బిఆర్‌ఎస్‌ను తిట్టిపోస్తూ వారు చేస్తున్నది కూడా అదే. నేటి వరకు ఒక్క విప్లవాత్మక నిర్ణం తీసుకోలేదు. రేషన్ కార్డులు ఇవ్వడం, సన్నబియ్యం పంపిణీ చేయడం, పెన్షన్లు ఇవ్వడం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ఇదే అభివృద్ధిగా చూపుతున్నారు. ఇవి చూపి తప్పించుకుందామని అనుకున్నా..దందాల బాగోతం మంత్రుల మధ్య చిచ్చు రేపుతోంది. తమ శాఖల్లో ఏం జరుగుతుందో పరివీలించి పర్యవేక్షించే బాధ్యతను మంత్రులు మరిచిపోయారు. కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భట్టి విక్రమార్కల తీరు రాజకీయంగా చిచ్చు రేపుతోంది. అవినీతి చుట్టూ వీరి పాలన సాగుతోంది. మంత్రులపై బురదచల్లడాలు, అనుకూల మీడియాతో అవినీతి ఆరోపణలు, అధికారులపై వ్యక్తిత్వ హననాలు ప్రస్తుతం చర్చగా మారాయి. ముఖ్యనేత అనే గౌరవం లేకుండా కొండా సురేఖ కూతురు దారుణంగా దూషించారు. ఆమెకు దేవాదాయ శాఖలో ఏం జరుగుతుందో తెలుసుకునే వీలు పడడం లేదు. అలవీశాఖలో ఏం జరుగుతుందో తెలియదు. ఎన్ని దేవాలయాల భేములు అన్యాక్రాంతం అయ్యాయో, వాటిని ఎలా వెనక్కి తీసుకోవాలో కూడా తెలియడం లేదు. ఆమె మంత్రిగా ఉండడం దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. ఆమె ముందూ వెనకా ఆలోచించకుండా నాగార్జునపై నోరు పారేసు కున్నారు. తరవాత నాలిక కరుచుకున్నారు. ఒకవైపు కుమ్ములాటలు, కీచులాటల తో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారయ్యింది. అధికారం వస్తే కాంగ్రెస్‌కు పట్టాపగ్గాలు ఉండవన్న పాత నానుడిని నిజం చేస్తున్నారు. గోతులు తవ్వకునే సంస్కృతి ఆ పార్టీలో ఎప్పటి నుంచో ఉన్నది. కాంగ్రెస్‌లో ఒకరు ఎక్కువ కాదు..ఒకరు తక్కువా కాదు. ఆధిపత్య కుమ్ములాటలో అందరూ అందరే అనే భావన ప్రజల్లో ఉన్నది. నీచ, నికృష్టపు, దిగజారుడు రాజకీయాల కోసం అల్లే కట్టుకథలు నన్నేం చేయలేవు అంటున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎందుకు సింగరేణి టెండర్లు రద్దు చేశారో చెప్పడం లేదు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీద ఓ మీడియా సంస్థ ప్రసారం చేసిన అనైతిక కథనం వెనుక నిగ్గు లేఆల్సి ఉంది. సింగరేణి టెండరల్ వ్యవహారంలోనూ నిగ్గులేల్చాలి. పలువురు మంత్రులు అవినీతికి పాల్పడుతున్నారంటూ ఫిర్యాదులు వస్తున్నా ..ఎవరు పట్టించుకుంటారో..వారిని ఎవరు కంట్రోల్ చేస్తారనో కూడా తెలియని దుస్తితి నెలకొంది. మేడారం అభివృద్ధి పనుల టెండర్లకు సంబంధించి రూ.100 కోట్ల విలువైన కాంట్రాక్ట్ పనుల విషయంలో మంత్రులు పొంగులేటి, సురేఖ మధ్య విభేదాలు బట్టబయలయ్యాయి. మేడారం జాతర దేవాదాయ శాఖ పరిధిలోనిదని, పైగా తన జిల్లాకు చెందినదని, ఇందులో పొంగులేటి చొరబడి కాంట్రాక్టులు తన అనుచరులకు ఇప్పించు కున్నారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు, సీఎంకు సురేఖ ఫిర్యాదు చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీ యజమాని కణతకు మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ గన్ను గురిపెట్టిన వ్యవహారం రాష్ట్రంలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బొగ్గుగని కోసం ఇద్దరు మంత్రులు కోట్లాడుకుం టున్నారని విమర్శలు చెలరేగాయి. కోట్ల విలువైన కాంట్రాక్టు పనులు దక్కించుకోవడానికి కోమటిరెడ్డి, భట్టి ఒకరిపై ఒకరు కత్తులు నూరుకుంటున్నారని చివరకు తేలింది. లాభదాయకమైన వ్యాపారం కోసం ఇద్దరు మంత్రులు తగువు పడుతున్నది ముమ్మాటికీ నిజం. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీద ప్రసారమైన అనైతిక కథనం ఇందులో భాగమేనని తేలింది. దీం తో ఇద్దరి మధ్యన లొల్లితో అవినీతి మరింత బట్టబయలు అయ్యింది. ఏతావాతా కాంగ్రెస్ గత పాత వాసనలను వదులుకోవడం లేదు. అవినీతికి దూరంగా ఉండలేక పోతున్నది. బిఆర్‌ఎస్ పదేళ్ల అవినీతిపై విరుచుకు పడుతున్నవారు తము చేస్తున్నది గుర్తించడం లేదు. కళ్లు మూసుకుని పిల్లి పాలు తాగిందన్న చందంగా కాంగ్రెస్ మంత్రుల వ్యవహారం నడుస్తోంది. పరిస్థితి ఇలాగే ఉంటే తెలంగాణ మరింత భ్రష్టు పోవడం ఖాయం. అభివృద్ధి పక్కకు పోయి, అప్పుల్లో మరింత కూరుకు పోవడం ఖాయం. పాలకుల దుర్మార్గాలకు బలవడం ఎంతో దూరం లేదు. అవినీతి బురద నుంచి బయటపడక పోతే ప్రజల చేతిలో పరాభవం తప్పదు.

## పిపిపి విధానంతో వైద్యసేవలు మరింత ఖరీదు

**• కూటమి ప్రభుత్వ తీరుపై సర్వత్రా ఆందోళన • కేందరం ఒత్తిడితో టిడిపి అడుగులు వేస్తోందంటున్న లెఫ్ట్**



**అమరావతి,జనవరి19:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో పేదలకు పెద్ద దెబ్బని ఓవైపు లెఫ్ట పార్టీలు, మరోవైపు వైకాపాలు గగ్గోలు పెడుతుండగా వాటిని అధికార కూటమి తిరస్కరిస్తోంది. దీనిప ఐ పరస్పర విమర్శలతో ప్రజలను ఏమారుస్తున్నారు తప్ప అసలు విషయం బోధపడడం లేదు. పిపిసి విధానంలో ముఖ్యమైన సేవలన్నీ ప్రైవేటుపరం అయితే ప్రజల ఆరోగ్యం గాలికి వదిలేసినట్లు అవుతుందన్నది ప్రధాన ఆరోపణ. అలాంటిదేమీ లేదని కూటమి చెబుతోంది. ప్రభుత్వ అజమాయిషీలో ఆస్పత్రులు ఉన్నా,సర్కారీ సేవలు అందుబాటులో ఉన్నప్పుడే కార్పొరేట్ల దోపిడీకి రోగులు ఆస్తులు అమ్ముకుంటున్నారు. ఆరోగ్యశ్రీ వంటివి ఉన్నా లేనట్లే. కరోనాలో వైద్యం కార్పొరేటీకరణ వలన ప్రజలు ఆరోగ్య సేవలందక పడ్డ దయనీయ దృశ్యాలను చూశాం. కేంద్రం ఆదేశాల మేరకు అన్ని సేవలకు పిపిపి అంటే పరిస్థితి ఇంకెంత దారుణంగా ఉంటుందో ఊహకందదని లెఫ్ట్ నేతలు ఆరోపిస్తున్నారు. నయా ఉదార విధానాల యుగంలో ప్రపంచంలోని పాలకులు ఉచ్ఛరిస్తున్న తారకమంత్రం పిపిపి అని అన్నారు.. ప్రభుత్వాలు సామాజిక, ప్రజారోగ్యం, సంక్షేమం, మౌలిక వసతులకు నిధులు ఖర్చు చేయలేని పరిస్తితిని తెచ్చిపెడుతున్నాయని వారి అప్రధాన ఆరోపణ. వాటన్నింటినీ ప్రైవేట్‌కు అప్పగిస్తాయి. భారీగా పెట్టుబడులు పెట్టిన సంస్థలు తమ లాభాల వేటలో ప్రభుత్వ అండదండలతో ప్రజలను జలగల్లా పీలుస్తాయిన ఆందోళన చెందుతున్నారు. పీలుస్తాయి. పిపిపి విషయంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఇప్పుడు ముందుకు వెళుతోంది. రాష్ట్రానికి కొత్తగా మంజూరైన వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు టిడిపి కూటమి ప్రభుత్వం దూకుడు ప్రదర్శిస్తున్న సమయంలోనే, ప్రజల అవసరాలకు తగ్గట్టు వైద్య సేవలను విస్తృతం కావించడానికి ప్రభుత్వం వద్ద తగినన్ని ఆర్థిక వనరుల్లేవు. న్యూక్లియర్ మెడిసిన్, సంచార వైద్యం, దంత వైద్యం, రేడియాలజీ సేవలు, కేన్సర్ డే కేర్ సెంటర్ల వంటి వాటికి పిపిపి పద్ధతిని వర్తింపజేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసిందని అంటున్నారు. న్యూక్లియర్ మెడిసిన్ సేవల కాంట్రాక్టును 5, 10 ఏళ్లకు ఇవ్వాలంది. చెల్లింపులకూ మార్గదర్శనం చేసింది. ఒక్కో స్కాన్ లెక్కన రెవెన్యూ షేరింగ్, లేదంటే నెల నెలా ప్రత్యేక గ్రాంట్ ఇవ్వాలంది. దీంతో ప్రభుత్వం ప్రజలకు కల్పించాల్సిన వైద్య సేవలు ప్రైవేట్ చేతిల్లోకి వెళతాయి. తొలుత కొంత వరకు ప్రభుత్వం చెల్లింపులు చేసి ఆపై చేతులెత్తేస్తుంది. రోగులందరికీ సేవలు అందవు. చివరికి పేదలు ప్రతి సర్వీస్‌కు ఛార్జీలు భరించాలి. ఇది కచ్చితంగా ప్రభుత్వం ప్రజారోగ్య బాధ్యత నుంచి తప్పించుకోవడమే అవుతుందని లెఫ్ట నేతలు వాదిస్తున్నారు. ప్రతి లోక్‌సభ నియోజకవర్గానికి ఒక మెడికల్ కాలేజి ఉండాలని నీతి ఆయోగ్ పేర్కొనగా, ఆ మేరకు ఎ.పి.కి 17 మెడికల్ కాలేజీలు వస్తే, వాటిలో పదింటిని పూర్తిగా సర్కారీ కాకుండా పిపిపిలో నెలకొల్పుతోంది. అందుకు వ్యతిరేకంగా వామపక్షాలు, ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, యువత, విద్యార్థి, సామాజిక కార్యకర్తల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. పిపిపి వలన వైద్య విద్య మరింత ఖరీదవుతుందని, రిజర్వేషన్లు, సామాజిక న్యాయం దెబ్బతింటాయని, పేద, గ్రామీణ ప్రాంత విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారనే భయాలు అలముకున్నాయి. కళాశాలలకు అనుబంధంగా నడిచే ఆస్పత్రుల్లో వైద్య సేవలకు అధిక మొత్తంలో రోగుల నుంచి ఫీజులు వసూలు చేస్తారన్న ఆందోళనలు నెలకొన్నాయి. ప్రభుత్వమేమో పిపిపి అంటే ప్రైవేటీకరణ కాదని బుకాయిస్తోంది. కాలేజీలలో సీట్లను వేలం వేసి అమ్ముకునేందుకు అవకాశం ఇస్తున్నప్పుడు ఇది ప్రైవేటు కాకుండా ప్రభుత్వరంగం ఎలా అవుతుందో అర్థంకాదు. కేంద్రం ప్రతిపాదించిన పిపిపి ప్రాజెక్టులలో మనవే 30 శాతమని చెప్పడం రాష్ట్రంలో పాలక, ప్రధాన ప్రతిపక్షం కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలను సంపూర్ణంగా బలపరుస్తున్నం దున పిపిపి విధానాల అమలుకు రాష్ట్రం ప్రయోగశా లగా మారనుందని వామపక్ష పార్టీల ఆరోపణగా ఉంది.

## భయపెడతున్న వెండి ధరలు

**• రోజురోజుకూ గరిష్ట ధరలు నమోదు**




**ముంబై,జనవరి19:**వెండి ధరలు దూసుకెళుతున్నాయి. పెట్టుబడిదారుల ఆసక్తిని ఆకర్షిస్తూ ఈ తెల్లని లోహం సరికొత్త రికార్డులను తాకుతోంది. ఈ జనవరి నెలలోనే ఇప్పటివరకు 22 శాతం మేర వెండి ధర పెరిగింది. ప్రధాన పెట్టుబడి సాధనాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తోంది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ. 3 లక్షల మైలురాయికి అత్యంత చేరువలో ఉంది. గత శుక్రవారం ఎంసీఎక్స్‌లో కిలో వెండి ధర రూ. 2,87,762 వద్ద ముగిసింది. గత ఏడాది ఏప్రిల్ లో రూ. 95,917గా ఉన్న ధర, అప్పటి నుంచి దాదాపు 200 శాతం పెరగడం గమనార్హం. సాధారణంగా మల్టీబ్యాగర్ స్టాక్స్ లో కనిపించే ఈ తరహా రాబడి, కమోడిటీలో నమోదు కావడం విశేషం. గత వారమే కిలో వెండి రూ. 2,92,960 వద్ద సరికొత్త రికార్డును సృష్టించింది. తాజాగా వెండి ధరలు కిలోకు మూడు లక్షోల మార్క్ దాటి 3.18 లక్షల వద్ద కొనసాగుతోంది. రోజురోజుకూ వేలల్లో ధరలు పెరగడం చూస్తున్నాం. వెండి ధరకు ఇంతటి డిమాండ్ రావడానికి పలు అంతర్జాతీయ అంశాలు దోహదం చేస్తున్నాయి. గత మూడేళ్లుగా పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేసిన ప్రపంచ కేంద్ర బ్యాంకులు, ఇప్పుడు తమ నిల్వల్లోకి వెండిని కూడా చేర్చుకుంటున్నట్లు వస్తున్న నివేదికలు ధరలకు మరింత ఊతమిస్తున్నాయి. దీనికి తోడు, మార్కెట్లో భౌతిక వెండి నిల్వలు తగ్గడం కూడా ధరల పెరుగుదలకు మరో కారణంగా నిలుస్తోంది. నిజానికి, 2025 ప్రారంభంలో వెండిపై పెట్టుబడిదారులు పెద్దగా ఆసక్తి చూపలేదు. గత ఏడాది చివరి నాటికి వెండి ధర రూ. 1,10,000 చేరుకుంటుందని విశ్లేషకులు అంచనా వేయగా, ఆ మార్కును చాలా ముందే దాటేసింది. ఆ తర్వాత కూడా ఆగకుండా రూ.2,54,000 స్థాయిని తాకి, అంచనాలను తలకిందులు చేసింది. ప్రస్తుత ముగింపు ధర ప్రకారం చూస్తే రూ. 3 లక్షల మైలురాయిని దాటడానికి వెండికి కేవలం 4.2 శాతం పెరుగుదల మాత్రమే అవసరం. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారుల దఅష్టి ఇప్పుడు పూర్తిగా వెండిపైనే కేంద్రీకృతమై ఉంది.

## దేవుని కడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**• ధ్వజారోహణంతో ప్రారంభం**





**కడప,జనవరి19):** కడప జిల్లా, దేవుని కడపలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయం ధ్వజారోహణంతో శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ముందుగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులు, గరుడ ధ్వజపటాన్ని ఆలయ ప్రదక్షిణగా తీసుకొచ్చారు. సకలదేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఉదయం 10.00 గం.ల నుండి 10.30 గం.ల మధ్య తిరుచ్చి ధ్వజారోహణ ఘట్టాన్ని నిర్వహించారు. ఇందులో గరుత్మంతుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజస్తంభంపైకి అధిష్టింపచేశారు. కాగా, రాత్రి చందప్రభ వాహనంపై స్వామి వారు విహరించనున్నారు. దేవుని కడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయం అతి పురాతనమైనది. కృష్ణాచార్యులు ఇచ్చట శ్రీ వేంకటేశ్వరుని ప్రతిష్టించినట్లు ప్రతీతి. తిరుమల వరాహ క్షేత్రమైతే దేవుని కడప హనుమత్ క్షేత్రం. ఇక్కడ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వెనుక భాగమున ఆంజనేయ స్వామి విగ్రహం ఉంది. శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల వారు ప్రత్యక్షంగా సేవించి, స్వామివారిని కడప రాయుడని, వేంకటాద్రి కడప రాయుడని పేర్కొన్నారు. పూర్వం తిరుపతికి వెళ్లే యాత్రికులకు మార్గమిదే. దేవుని కడపలో వెలసియున్న శ్రీ స్వామివారి దర్శనాంతరమే తిరుమలేశుని దర్శించడం సాంప్రదాయంగా వస్తోంది. ఈ ఆలయంలో రాజగోపురం, తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి ఆలయ గోపురం ఒకే కాలంలో నిర్మించినట్లు శాసనం ద్వారా తెలుస్తోంది. స్వామివారి రథోత్సవం, రథసప్తమి రోజున కన్నుల పండవగా నిర్వహిస్తారు. రథసప్తమిరోజున భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శిస్తారు. కాగా, జనవరి 24వ తేదీ ఉదయం 10.30 గంటలకు స్వామి వారి కల్యాణోత్సవం జరుగనుంది. రూ.300/- చెల్లించి గృహస్తులు(ఇద్దరు) కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. జనవరి 28న సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం జరుగనుంది.వాహన సేవలలో భాగంగా శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారు ఉదయం 09.00 గం.ల నుండి 10.00 గం.ల వరకు రాత్రి 08.00 గం.ల నుండి 09.00 గం.ల వరకు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. ఉత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రతిరోజు వాహనసేవల ముందు కోలాటాలు, హరికథ, భజన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించనున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.





# అల్కరాజ్ వేట షురూ



మెల్‌బోర్న్: సీజన్ ఆరంభ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియా ఓపెన్ ఘనంగా మొదలైంది. మొదటి రోజు సంచలనాలేమీ నమోదుకాకపోయినా స్టార్ ప్లేయర్లు తమ తొలి రౌండ్ విఘ్నాలను అధిగమించి రెండో రౌండ్‌కు చేరారు. 22 ఏండ్ల వయసులోనే ఆరు గ్రాండ్‌స్లామ్‌లు గెలిచి ఇంతవరకూ చిక్కని ఆస్ట్రేలియా ఓపెన్?ను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో 'కెరీర్? గ్రాండ్‌స్లామ్'పై కన్నేసిన స్పెయిన్ నయా బుల్ కార్లోస్ అల్కరాజ్? ఆ దిశగా మొదటి అడుగును ఘనంగా వేశాడు. మహిళల సింగిల్స్‌లో బెలారస్ బామ అరీనా సబలెంకాతో పాటు ఇతర ప్లేయర్లూ అలవోక విజయాలు సాధించారు. మెల్?బోర్న్?లోని ప్రఖ్యాత రాడ్‌లీవర్ ఎరీనా వేదికగా జరిగిన పురుషుల సింగిల్స్? తొలి రౌండ్‌లో టాప్ సీడ్ అల్కరాజ్?.. 6-3, 7-6 (7/2) 6-2తో ఆడమ్ వాల్టన్ (ఆస్ట్రేలియా)పై సునాయసంగా గెలిచాడు. రెండు గంటల పాటు జరిగిన పోరులో వరుస సెట్స్?ను గెలుచుకున్న కార్లోస్?.. 8 ఏస్?లు సంధించి 38 విన్నర్లు కొట్టాడు. మరో మ్యాచ్?లో మూడో సీడ్? అలగ్జాండర్? జ్వెరెవ్ (జర్మనీ) 6-7 (1/7), 6-1, 6-4, 6-2తో గాబ్రియెల్? (కెనడా) పై గెలిచాడు. అమెరికా ఆటగాడు ఫ్రాన్సిస్? టియాపో, పదో సీడ్ అలగ్జాండర్ బబ్లిక్ కూడా ముందంజ వేశారు. మహిళల విభాగంలో. మహిళల సింగిల్స్?లో ప్రపంచ నెంబర్ వన్ ర్యాంకర్ సబలెంక.. 6-4, 6-1తో టియాంట్సొవ సారా (ఫ్రాన్స్)పై ఈజీగా గెలిచింది. ఆమెకు ప్రత్యర్థి నుంచి కనీస ప్రతిఘటన కూడా ఎదురుకాలేదు. ఏడో సీడ్ జైస్మిన్ పౌలిని (ఇటలీ).. 6-1, 6-2తో సస్నొవిచ్ (బెలారస్)పై నెగ్గింది. బ్రిటన్ అమ్మాయి ఎమ్మా రడుకాను.. 6-4, 6-1తో మనంచయ (థాయ్‌లాండ్)ను చిత్తుచేసింది. అమెరికా దిగ్గజం వీనస్ విలియమ్స్.. 7-6 (5/7), 3-6, 4-6తో డనిలొవిక్? (సెర్బియా) చేతిలో ఓటమిపాలైంది. కాగా ఈ టోర్నీ మహిళల సింగిల్స్? చరిత్రలో ఆడిన అత్యంత పెద్ద వయస్కురాలి (45 ఏండ్లు)గా వీనస్ రికార్డులకెక్కింది.

# టీమిండియా చెత్త ఓటమికి ఆ ఇద్దరే నిజమైన ద్రోహులు



బలహీనంగా భావించిన న్యూజిలాండ్ జట్టు, భారతదేశానికి వచ్చిన తర్వాత మరోసారి సంచలనం సృష్టించింది. జనవరి 18 ఆదివారం ఇండోర్‌లో జరిగిన మూడో వన్డేను గెలుచు కోవడం ద్వారా న్యూజిలాండ్ చరిత్ర సృష్టించింది. 2024లో భారత గడ్డపై తొలిసారిగా టెస్ట్ సిరీస్?ను గెలుచుకుంది. ఇప్పుడు 38 సంవత్సరాల చరిత్రలో తొలిసారిగా, స్వదేశంలో వన్డే సిరీస్‌లో టీమిండియాను ఓడించడం ద్వారా చారిత్రాత్మక ఘనతను సాధించింది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, కేన్ విలియమ్సన్, రచిన్ రవీంద్ర, మిచెల్ సాంట్నర్, టామ్ లాథమ్ వంటి రెగ్యులర్ ఆటగాళ్లు ఈ జట్టులో లేరు. న్యూజిలాండ్ 'బి' జట్టు చేతిలో సిరీస్ ఓడిపోయిన తర్వాత, టీమిండియా గురించి ప్రశ్నలు అనివార్యం. ఈ సిరీస్‌లో 'మెన్ ఇన్ బ్లూ' ఎక్కడ తప్పు చేసింది అనేది పెద్ద ప్రశ్న సేనా దేశాల (దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) బ్యాట్స్?మెన్స్ భారతదేశానికి వచ్చినప్పుడు భారత స్పిన్నర్లకు లొంగిపోయే సమయం ఉండేది. కానీ ఇప్పుడు ఆ బలం ఆయా జట్లకు అతిపెద్ద ఆయుధంగా మారుతోంది. న్యూజిలాండ్ పై స్పిన్నర్లు విఫలంన్యూజిలాండ్?తో జరిగిన మూడు మ్యాచ్?ల వన్డే సిరీస్?లో భారత స్పిన్ బౌలర్లు పూర్తిగా అసమర్థులుగా నిరూపితమయ్యారు. అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే న్యూజిలాండ్ కొత్త స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా కంటే ఎక్కువ విజయవంతమయ్యారు. ఇండోర్ వన్డేను చూస్తే.. కుల్దీప్, జడేజా స్పిన్ ద్వయం ఒక్కొక్కరు ఆరు ఓవర్లు బౌలింగ్ చేశారు. ఈ 12 ఓవర్లలో, కివీస్ బ్యాట్స్?మెన్స్ 89 పరుగులు పిండుకున్నారు. రవీంద్ర జడేజా వికెట్ కోసం ఆరాటపడి మళ్ళీ నిరాశపరిచాడు. ఆరు ఓవర్లలో 48 పరుగులు ఇచ్చిన తర్వాత కుల్దీప్ ఒక వికెట్ తీసుకోగలిగాడు. అసాధ్యమైన రికార్డు భయ్యో.. సచిన్ 100 సెంచరీల కంటే డేంజరస్తనదైన ముద్ర వేసిన న్యూజిలాండ్ కొత్త స్పిన్నర్.. ఇండోర్?లోని హోల్కర్ స్టేడియంలో జరిగిన మ్యాచ్?లో రెండు జట్ల స్పిన్నర్లు విఫలమయ్యారని కాదు. తన రెండవ మ్యాచ్ మాత్రమే ఆడుతున్న జాడెన్ లెన్నాక్స్, మూడవ వన్డేలో అద్భుతంగా బౌలింగ్ చేసి, భారత బ్యాట్స్?మెన్?ను ఇబ్బంది పెట్టాడు. ఎడమచేతి వాటం స్పిన్నర్ 10 ఓవర్లలో కేవలం 42 పరుగులు మాత్రమే ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. సిరీస్ అంతటా కుల్దీప్-జడేజా మ్యాజిక్ పనిచేయలే.. న్యూజిలాండ్ పై జరిగిన అవమానకరమైన ఓటమికి రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్ లు నిజమైన దోషులు. ఎందుకంటే వారు ఇండోర్ లో మాత్రమే కాకుండా మిగతా రెండు మ్యాచ్ లలో కూడా అసమర్థులుగా నిలిచారు. అత్యంత ఆశ్చర్యకరంగా, రవీంద్ర జడేజా సిరీస్ అంతటా వికెట్ కోసం ఆరాటపడ్డాడు. ఒక్క బ్రేక్ త్రూ కూడా సాధించలేకపోయాడు. అదే సమయంలో కుల్దీప్ యాదవ్ చాలా ఖరీదైనవాడి మారాడు. తన తప్పును అంగీకరించిన శుభ్?మాన్ గిల్.. న్యూజిలాండ్?తో జరిగిన రెండవ, మూడవ వన్డేలలో ఓడిపోయిన తర్వాత, భారత కెప్టెన్ శుభ్?మాన్ గిల్, స్పిన్నర్లు మిడిల్ ఓవర్లలో వికెట్లు తీయడంలో విఫలమవడమే జట్టు ఇబ్బందుల్లో పడటానికి కారణమని అంగీకరించాడు. ఇండోర్?లో ఫాస్ట్ బౌలర్లు బాగా రాణించారు. హర్షిత్, అర్ష్?దీప్, సిరాజ్ కలిసి ఏడు వికెట్లు పడగొట్టారు. కానీ స్పిన్నర్లు నిరాశపరిచారు. దీంతో న్యూజిలాండ్ 337 పరుగులు చేయగలిగింది.

# భారత్ ఓటమి హెడ్ కోచ్ గంభీర్‌పై విమర్శల వెల్లువ



సొంతగడ్డపై తేలిపోతున్న టీమిండియాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. గతేడాది టెస్ట్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసి షాకిచ్చిన న్యూజిలాండ్.. ఈసారి వన్డే సిరీస్?లో దెబ్బకొట్టింది. మూడు వన్డేల సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకుని సరికొత్త చరిత్రను లిఖించింది. దీంతో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్?పై పెద్దఎత్తున వ్యతిరేకత మొదలైంది. సొంతగడ్డపై చెలరేగాల్సిన భారత జట్టు.. గంభీర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వరుస ఓటములను చవిచూస్తోందంటూ అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో మీమ్స్?తో గంభీర్‌ను ట్రోల్ ఓటమి తర్వాత న్యూజి లాండ్ జట్టు బలంగా పుంజుకుంది. క్రమశిక్షణతో కూడిన ఆటతీరుతో కివీస్? వన్డే సిరీస్?ను ఎగరేసుకుపోయింది. భారత జట్టు మాత్రం ప్రణాళిక లోపాలు, గందరగోళ వ్యూహాలతో ఘోరంగా తడబడింది. బ్యాటింగ్‌లో అస్థిరత్వం.. బౌలింగ్?లో ప్రభావం చూపకపోవడం వంటివి జట్టును దెబ్బతీశాయి. బౌలింగ్? గురించి ఎంత తక్కువ చెబితే అంత మంచిది. మన బౌలర్లు పవర్? ప్లేలో వికెట్లు తీయలేకపోవడం కివీస్? బ్యాటర్లకు బాగా కలిసొచ్చింది. కోచ్? గంభీర్? అస్పష్టమైన వ్యూహాలు భారత ఓటమికి దారితీశాయనడంలో సందేహం లేదు. ఆటగాడిగా దూకుడును ప్రదర్శించిన గంభీర్.. కోచ్‌గా అంచనాలను అందుకోలేక పోతున్నాడు. ఫామ్?లో లేని జడేజాను పదే పదే ఆడిస్తుండటం.. అక్షర్? పటేల్? వంటి యువ ఆటగాళ్లను పక్కన పెట్టడం గంభీర్? వ్యూహాత్మక తప్పిదాలలో ఒకటి. తాను బాధ్యతలు చేపట్టాక సొంతగడ్డపై కివీస్, దక్షిణాఫ్రికాలకు టెస్టు సిరీస్?లు కోల్పోయిన నేపథ్యంలో ఇప్పటికే విమర్శలు ఎదుర్కొంటున్న గంభీర్?.. ఇప్పుడు వన్డే సిరీస్? పరాభవంతో మరింత ఒత్తిడిని ఎదుర్కో నున్నాడు. వరుస ఓటములు..గంభీర్ కోచ్?గా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్?కు ఎన్నో పరాజయాలు ఎదురయ్యాయి. గతేడాది స్వదేశ ంలో కివీస్ జట్టు భారత్?ను 3--0తో వైట్ వాష్ చేసి చరిత్ర సృష్టిం చింది. దాదాపు 27 ఏళ్ల తర్వాత శ్రీలంకతో వన్డేలో టీమిండియా ఘోర పరాజయం పాలైంది. దక్షిణాఫ్రికా చేతిలో స్వదేశంలో టెస్ట్ సిరీస్ ఓటమి.. ఇప్పుడు న్యూజిలాండ్?తో వన్డే సిరీస్ పరాజయం.. ఇలా గంభీ ర్ బాధ్యతలు చేపట్టిన 15 నెలల్లో టీమిండియా వరుస ఓటములను మూటగట్టుకుంది.

# మళ్లీ తగ్గిన బంగారం,వెండి ధరలు తులం గోల్డ్ హైదరాబాద్‌లో ఇప్పుడు ఎంతంటే



పెట్టుబడిదారులకు అత్యంత సురక్షితమైన మార్గంగా పేరున్న బంగారం ధరలు ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటాయి. ఈ క్రమంలోనే బంగారం ధరను పెట్టుబడిదారులు, వినియోగదారులు నిశితంగా గమనిస్తారు. ఇది ప్రపంచ మార్కెట్ ధోరణులు, స్థానిక డిమాండ్ రెండింటినీ ప్రతిబింబిస్తుంది. ముఖ్యంగా పండుగ సీజన్లలో. సమాచారంతో కూడిన కొనుగోలు లేదా పెట్టుబడి నిర్ణయాలు తీసుకోవడానికి నేటి బంగారం రేటును అనుసరించడం చాలా ముఖ్యం. ధరలు చాలా డైనమిక్?గా లోనవుతాయిబంగారంతో పాటు, గత కొన్ని రోజులుగా వెండి ధరలు కూడా రికార్డు స్థాయిలో పెరుగుతూ పోతున్నాయి. బంగారంతో పాటు వెండికి కూడా భారతీయుల్లో విపరీతమైన డిమాండ్ ఉంటుంది. ముఖ్యంగా పారిశ్రామిక అవసరాలు , ఆభరణాల తయారీలో వెండి పాత్ర కీలకం. ఈరోజు జనవరి 19, 2026 నాటి లేటెస్ట్ మార్కెట్ అప్?డేట్స్ ప్రకారం, బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,44,8600 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,32,790 గా ఉంది. వెండి కిలో ధర రూ.3,09,900ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,43,770, 22 క్యారెట్ల ధర రూ.1,31,790 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,94,900 లుగా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,43,920 క్యారెట్ల ధర రూ.1,31,940 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,94,900 లుగా ఉంది. కోల్?కతాలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,43,770, 22 క్యారెట్ల ధర రూ.1,31,790 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,94,900 లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,43,770, 22 క్యారెట్ల ధర రూ.1,31,790 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,94,900 లుగా ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,43,770, 22 క్యారెట్ల ధర రూ.1,31,790 గా ఉంది. వెండి కిలో ధర రూ.3,09,900గా ఉంది. విజయవాడలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,38,230, 22 క్యారెట్ల ధర రూ.1,26,710 గా ఉంది. వెండి కిలో ధర రూ.3,09,900గా ఉంది. విశాఖపట్నంలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,43,770, 22 క్యారెట్ల ధర రూ.1,31,790 గా ఉంది. వెండి కిలో ధర రూ.3,09,900గా ఉంది. ఇక్కడ పేర్కొన్న బంగారం ధరలు ఉదయం 8 గంటలలోపు అందిన సమాచారం మేరకు మాత్రమే. ధరలు ప్రతి క్షణం మారవచ్చు. అందువల్ల బంగారం కొనుగోలుదారులు ఇచ్చిన సమయంలో ప్రత్యక్ష ధరలను ట్రాక్ చేయాలి. ఇక్కడ పేర్కొన్న ధరలు నిన్నటి ముగింపు ధరలు అయితే నేటి ధర తగ్గుదలతో లేదా పెరుగుదలతో ప్రారంభమవుతుంది. అలాగే, అన్ని నగరాల్లో ఈ ధరలు ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్?డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్?కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# ఫార్మా ఎగుమతులు రూ.1.84 లక్షల కోటు




సుంకాల పోటు ఉన్నా భారత ఫార్మా ఎగుమతులు జోరందుకున్నాయి. ప్రస్తు త ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి ఎనిమిది నెలల్లోనే ఈ ఎగుమతులు 2,048 కోట్ల డాలర్లకు (సుమారు రూ.1.84 లక్షల కోట్లు) చేరాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే ఇది ఆరున్నర శాతం ఎక్కువని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికార వర్గాలు చెప్పాయి. నైజీరియా, బ్రెజిల్? దేశాలకు ఎగుమతులు మరింత వేగం పుంజుకున్నాయి. గత ఏడాది ఏప్రిల్?-నవంబరు మధ్య కాలంలో మన దేశం నుంచి నైజీరియా 17.9 కోట్ల డాలర్లు, బ్రెజిల్? 10 కోట్ల డాలర్ల విలువైన ఔషధాలను దిగుమతి చేసుకున్నాయి. ప్రస్తుతం మన దేశ ఫార్మా ఎగుమతుల్లో నైజీరియా వాటా 14 శాతానికి చేరింది. అమెరికాదే పెద్ద వాటాట్రంప్ సుంకాల భయం ఉన్నప్పటికీ ఆ ప్రభావం అమెరికాకు జరిగే మన ఫార్మా ఎగుమతులపై ఏమాత్రం పడలేదు. దీంతో గత ఏడాది ఏప్రిల్-నవంబరు మధ్య కాలంలో మన మొత్తం ఫార్మా ఎగుమతుల్లో 31 శాతం వాటాతో అమెరికా అగ్రస్థానంలో నిలిచింది. ప్రస్తుతం అభివృద్ధి చెందిన ఫ్రాన్స్, నెదర్లాండ్, కెనడా, జర్మనీ, దక్షిణాఫ్రికా వంటి దేశాలూ భారత్ నుంచి పెద్ద మొత్తంలో ఔషధాలు దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం తొలి ఎనిమిది నెలల్లో నెదర్లాండ్?కు భారత ఫార్మా ఎగుమతులు, గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 5.8 కోట్ల డాలర్లు పెరిగినట్టు వాణిజ్య మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. ఈ వృద్ధి రేటు ఇలానే కొనసాగితే గత ఆర్థిక సంవత్సరం నమోదైన 3,047 కోట్ల డాలర్లతో ఆర్థిక సంవత్సరం మన ఫార్మా ఎగుమతులు 9 నుంచి 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాల అంచనా.

# హైదరాబాద్‌లో విమానాల పండుగ




మళ్లీ హైదరాబాద్‌లో విమానాల పండుగ రాబోతున్నది. ఈ నెల 28 నుంచి నాలుగు రోజుల పాటు 31 వరకు 'వింగ్స్ఇండియా 2026' పేరుతో బేగంపేట్? ఎయిర్?పోర్ట్?లో నిర్వహించనున్నారు. 'దేశీయ విమానయానం: భవిష్యత్తుకు బాటలు వేయడం..రూపకల్పన నుంచి అమలు వరకు, తయారీ నుంచి నిర్వహణ వరకు, సమ్మిళితత్వం నుంచి ఆవిష్కరణ వరకు, భద్రత నుంచి సుస్థిరత వరకు' అనే నినాదంతో జరిగే ఈ ఏవియేషన్? షోను పౌర విమానయాన మంత్రిత్వశాఖ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఎఫ్ఐసీసీఐ) సంయుక్తాధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. నాలుగు రోజులపాటే జరిగే ఈ సదస్సును కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే రామ్మోహన్? నాయుడు ప్రారంభించనున్నారు. ఈ సదస్సుకు విమానయాన రంగానికి చెందిన దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులు, విమాన తయారీ సంస్థలు హాజరుకానున్నాయి. దేశీయ విమానయాన రంగం రాకెట్ వేగంతో దూసుకుపోతున్నదని, భవిష్యత్తులో విమానాల తయారీ హబ్‌గా భారత్ మారుతున్నదని, అలాగే తయారీ, సేవలు, ఆవిష్కరణలు, సుస్థిర విమానయాన పరిష్కారాల కోసం కీలక కేంద్రంగా ఎదగడమే లక్ష్యంగా ఈసారి ఏవియేషన్ షో జరుగుతున్నదని నిర్వాహకులు వెల్లడించారు. ఈ ఎగ్జిబిషన్‌లో పలు విమానయాన సంస్థలు తమ విమానాలను డిస్?ప్లే చేయడంతోపాటు ఫ్లైయింగ్, ఏరోబెటిక్ షోస్ కూడా జరగనున్నది. అలాగే అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లు, సీఈవోల రౌండ్?టేబుల్ సమావేశాలు, బీ2బీ, బీ2జీ మీటింగ్‌లు, ఏవియేషన్ జాబ్ ఫెయిం, అవార్డు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబోతున్నారు. 20 దేశాలకు చెందిన డెలిగేట్స్, ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా పాల్గొంటున్నారు. వింగ్స్? ఇండియాకు రూ.85 లక్షలువింగ్స్? ఇండియా-2026 కార్యక్రమ ఏర్పాట్లకు తెలంగాణ ప్రభుత్వం రూ. 85 లక్షల నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విమానయాన రంగాన్ని ప్రోత్సహించేందుకు ఉద్దేశించి ఆసియాలోనే అతిపెద్దదిగా చెప్పబడే ఈ కార్యక్రమంలో ప్రపంచ ప్రఖ్యాత ఏవియేషన్? సంస్థలు పాల్గొనే అవకాశముంది. ఈ సందర్భంగా వ్యూహాత్మక భాగస్వామ్యాలు, పెట్టుబడుల ఆకర్షణతోపాటు ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న మెరుగైన విధానాలను తెలుసుకునే వీలు కలుగుతుంది.

TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్
MANCHITANAM JOURNALIST DAILY
దినపత్రిక


# బిగ్ బాస్ సీజన్ 12 విజేతగా గిల్లి



బిగ్ బాస్ కన్నడ సీజన్ 12లో చారిత్రాత్మక విజయాన్ని సాధించాడు గిల్లి. మొత్తం 23 మంది పోటీదారులను ఓడించి విజేతగా నిలిచారు. సుదీప్ తన చేయి పైకెత్తి గిల్లిని విజేతగా ప్రకటించారు. గిల్లి 40 కోట్లకు పైగా ఓట్లు సాధించి గెలిచాడు. అతని అభిమానుల కోరిక నెరవేరింది. మొదటి నుంచి ఆటతోపాటు క్యూట్ నెస్ తో ఆకట్టుకుంటున్న రక్షిత రన్నరప్ స్థానాన్ని పొందింది. గిల్లి నటుడు అనేక రియాలిటీ షోలలో పోటీ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించాడు. అన్ని షోలలో రన్నరప్ స్థానంలో నిలిచాడు. కానీ ఇప్పుడు బిగ్ బాస్ షోలో విజేతగా నిలిచాడు. గిల్లికి 50 లక్షల రూపాయల ప్రైజ్ మనీ లభించింది. దీనితో పాటు అతడికి మారుతి సుజుకి విక్టోరిస్ కారును ప్రకటించారు.ఎక్కువమంది చదివినవి : ~ాఅఋత్ష్ఘు ాతీఅత్ఖుఎ: యూత్?కు పిచ్చెక్కించేసిన పాట.. ఆ సాంగ్?తో నా జీవితమే మారిపోయింది.. రచయిత అనంత్ శ్రీరామ్..ఇదంతా పక్కనపెడితే మరోసారి సుదీప్ తన మంచి మనసు చాటుకున్నాడు. గిల్లికి రూ.10 లక్షల బహుమతిని ప్రకటించారు. అయితే మీకు తెలుసా.. బిగ్ బాస్ గిల్లికి రూ.50 లక్షలు బహుమతి అందించగా.. అంత మొత్తం అతడికి రాదు. అవును, ప్రభుత్వం బిగ్ బాస్ ప్రైజ్ మనీపై భారీ పన్ను విధిస్తుంది. బహుమతి డబ్బుపై 30 శాతం పన్ను విధిస్తుంది. అందుకున్న మొత్తం డబ్బులో 30 శాతం ప్రభుత్వానికి పన్ను రూపంలో వెళుతుంది. సంస్థ ఈ పన్ను మొత్తాన్ని తగ్గించి విజేతలకు ఇస్తుంది. అందువల్ల, ఈ డబ్బులో గిల్లికి 35 లక్షల రూపాయలు మాత్రమే లభిస్తాయి. సుదీప్ గిల్లి కోసం ప్రకటించిన 10 లక్షలకు ఈ పన్ను వర్తిస్తుందో లేదో స్పష్టంగా లేదు.గిల్లి మాత్రమే కాదు, రన్నరప్ రక్షిత కూడా పన్నులు చెల్లించాలి. వారికి మొత్తం 25 లక్షల రూపాయలు వచ్చాయి, అందులో వారికి 17,50,000 వస్తాయి. మిగిలిన మొత్తం ప్రభుత్వానికి పన్నుల రూపంలో వెళుతుంది.

# ఇది అసలైన బ్లాక్ బస్టర్ టికెట్ ధర 20 రూపాయలు 11 కోట్ల కలెక్షన్స్



ప్రస్తుతం సినీరంగంలో ట్రెండ్ మారింది. చిన్న బడ్జెట్ చిత్రాల కంటే భారీ బడ్జెట్ సినిమాలను నిర్మించేందుకు మేకర్స్ ఆసక్తి చూపిస్తున్నారు. రూ.100 కోట్లు ఖర్చు చేసి సినిమా తీస్తే రూ.10 కోట్లు లాభం రావడం కంటే కోటి ఖర్చు చేసి రూ.10 కోట్లు వచ్చిన సినిమానే అసలైన బ్లాక్ బస్టర్ అంటారు. ఇప్పుడు సినిమాలు కేవలం వారం పదిహేను రోజుల్లోనే రూ.100, 200 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబడుతున్నాయి. కానీ మీకు తెలుసా.. టికెట్ ధర కేవలం 20 రూపాయాలు. అయినా ఆ సినిమా మాత్రం రూ.11 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి చరిత్ర సృష్టించింది. ఇంతకీ ఆ సినిమా గురించి నిర్మాత అశ్వినీదత్ ఏం చెప్పారో తెలుసుకు ందామా. వైజయంతీ బ్యానర్ 50వ వార్షికోత్సవం సందర్భంగా గతంలో నిర్మాత అశ్వినీదత్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నిర్మాతలు అశ్వినీదత్, అల్లు అరవింద్ కలిసి నిర్మించిన సినిమా పెళ్లి సందడి. డైరెక్టర్ రాఘవేంద్రరావు తెరకెక్కించిన ఈ మూవీ 1996లో విడుదలైంది. కేవలం రూ.1 కోటి 20 లక్షలతో నిర్మించిన ఈ సినిమాకు ఏకంగా రూ.11 కోట్ల 30 లక్షల వరకు కలెక్షన్స్ వచ్చాయట. అంతేకాదు.. అప్పట్లో సినిమా టికెట్ రేట్ కేవలం రూ.20 వరకు మాత్రమే ఉండేదని.. ఆ టికెట్ రేట్లతోనే ఈ స్థాయిలో కలెక్షన్స్ వచ్చాయంటే మాములు విషయం కాదు. అంటే అప్పట్లో ఆ సినిమా సృష్టించిన సంచలనం గురించి చెప్పక్కర్లేదు. పెట్టిన పెట్టుబడికి దాదాపు పది కోట్ల లాభం వచ్చిందని నిర్మాత అశ్వినీదత్ అన్నారు.అప్పట్లో ఆ సినిమా కొన్ని థియేటర్లలో 175 రోజులు ఆడింది. శ్రీకాంత్ కెరీర్ మలుపు తిప్పిన సినిమా ఇది. అందుకే ఆయన కెరీర్ లోని స్పెషల్ సినిమాలలో ఇది ఒకటి. అప్పట్లో సంక్రాంతి కానుకగా విడుదలై భారీ విజయాన్ని అందుకుంది. ఇప్పటికీ పెళ్లి సందడి సినిమాకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఈ చిత్రంలోని ప్రతి సాంగ్ సూపర్ హిట్ అయ్యింది.




కేవలం గ్లామర్?తోనే కాదు, తన మనసులోని మాటలను ఏమాత్రం దాచుకోకుండా కుండబద్దలు కొట్టినట్లు చెప్పడం ఈమె ప్రత్యేకత. తాజాగా తన పెళ్లి గురించి వస్తున్న రూమర్లకు చెక్ పెట్టడమే కాకుండా, తన ఫస్ట్ క్రష్ గురించి ఒక ఆసక్తికరమైన విషయాన్ని బయటపెట్టి అందరినీ ఆశ్చర్యపరిచింది. సినిమాల్లోకి రాకముందే ఆమె మనసు పారేసుకున్న ఆ వ్యక్తి ఎవరు? అసలు ఆమెకు కాబోయే భర్తకు ఉండాల్సిన లక్షణాల గురించి ఆమె పెట్టిన కండీషన్లు ఏంటి? ఆ విశేషాలేంటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. ఆ నటి మరెవరో కాదు.. మీనాక్షి చౌదరి.

గతేడాది వెంకటేష్ సరసన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో హిట్ అందుకున్న మీనాక్షి చౌదరి, ఈ ఏడాది నవీన్ పొలిశెట్టి హీరోగా నటించిన 'అనగనగా ఒక రాజు' సినిమాతో మరో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. జనవరి 14న విడుదలైన ఈ సినిమా పాజిటివ్ టాక్తో బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. వరుసగా రెండు పండగ సీజన్లలో హిట్లు కొట్టడంతో అభిమానులు ఆమెను సంక్రాంతి క్వీన్గా పిలుచుకుంటున్నారు.స్కూల్ టీచర్పై ఫస్ట్ క్రష్.తన వ్యక్తిగత విషయాలను పంచుకుంటూ మీనాక్షి చౌదరి తన ఫస్ట్ క్రష్ గురించి వెల్లడించింది. తాను తొమ్మిదో తరగతి చదువుతున్న సమయంలోనే ప్రేమలో పడ్డానని చెప్పి షాకిచ్చింది. అయితే అది తన తోటి విద్యార్థితో కాదు.. తన స్కూల్ టీచర్?పై క్రష్ ఏర్పడిందట. ఈ విషయం తన స్నేహితులకు కూడా తెలియడంతో వారంతా తనను తెగ ఆటపట్టించేవారట. ఆ రోజులు తన జీవితంలో అత్యంత మధురమైన జ్ఞాపకాలని మీనాక్షి గుర్తుచేసుకుంది.ప్రభాస్ లాంటి వరుడు.సినిమాల్లోకి వచ్చాక తన ఇష్టాల గురించి మాట్లాడుతూ డార్లింగ్ ప్రభాస్పై తనకున్న అభిమానాన్ని చాటుకుంది. గతేడాది ఒక ఇంటర్వ్యూలో తనకు ఎలాంటి భర్త కావాలో చెబుతూ.. "ప్రభాస్ లాగా మంచి హైట్ ఉండాలి, ఆయన లాగే గొప్ప మనసు ఉండాలి. ఇంటెలిజెంట్ గా ఉండే ప్రభాస్ లాంటి వ్యక్తి భర్తగా వస్తే బాగుంటుంది" అని తన మనసులోని కోరికను బయటపెట్టింది.అయితే ఇటీవల 'అనగనగా ఒక రాజు' ప్రీ-రిలీజ్ ఈవెంట్ లో మీనాక్షి తన కాబోయే భర్త గురించి మరిన్ని కండీషన్లు పెట్టింది. అతనికి వంద ఎకరాల వ్యవసాయ భూమి ఉండాలని, ఇంట్లో పని చేయాలని, బట్టలు ఉతకడమే కాకుండా ఐరన్ కూడా చేయాలని చెప్పింది. తనకు ఇష్టమైన రాజ్మా డిష్ వండటం రావాలని, రోజుకు మూడు గిఫ్టులు ఇవ్వాలని సరదాగా వ్యాఖ్యానించింది. అలాగే సినిమాల్లోని వారిని, మోడలింగ్ చేసే వారిని అస్సలు పెళ్లి చేసుకోనని స్పష్టం చేసింది. మీనాక్షి కండీషన్లు విన్న హీరో నవీన్ పొలిశెట్టి.. "ఇలాంటి అబ్బాయి దొరకడం కష్టం, నువ్వు ఏఐ లోనే ఒక అబ్బాయిని క్రియేట్ చేసుకోవాలి" అని అదిరిపోయే పంచ్ వేశారు.రూమర్లకు చెక్.నటుడు సుశాంత్?తో మీనాక్షి డేటింగ్?లో ఉందంటూ వస్తున్న వార్తలపై కూడా ఆమె స్పష్టత ఇచ్చింది. సుశాంత్ తనకు కేవలం మంచి స్నేహితుడు మాత్రమేనని, ప్రస్తుతం తాను సింగిల్?గా ఉన్నానని క్లారిటీ ఇచ్చింది. వరుస సక్సెస్ లతో దూసుకుపోతున్న మీనాక్షి చౌదరి పెట్టిన ఈ కండీషన్లు చూస్తుంటే, ఆమె కోరుకున్న లక్షణాలు ఉన్న మొగుడు దొరకడం కాస్త కష్టమే అనిపిస్తోంది. మరి ఈ అందాల భామ మనసు గెలుచుకునే ఆ అదృష్టవంతుడు ఎవరో వేచి చూడాలి.

# పెళ్లి తర్వాత స్పీడ్ పెంచిన టాలీవుడ్ స్టార్ హీరోయిన్



ఆమె కేవలం ఒక నటి మాత్రమే కాదు.. వెండితెరపై సావిత్రిని పునఃసృ ష్టించి నేషనల్ అవార్డును గెలుచుకున్న అభినేత్రి. మలయాళ మూలాలు ఉన్నప్పటికీ, తెలుగు ప్రేక్షకులు తనను తమ ఇంటి ఆడపడుచులా గుండెల్లో దాచుకు న్నారు. నటనకు ప్రాధాన్యమున్న క్యారెక్టర్లకు ప్రాధాన్య మిస్తూనే, లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు కేరాఫ్గా నిలుస్తున్నారు.పెళ్లి తర్వాత స్పీడ్ పెంచిన టాలీవుడ్ స్టార్ హీరోయిన్.. ఈసారి యాక్షన్తో అదరగొట్టడానికి రెడీ!'నేను శైలజ' అంటూ మొదలైన ఆమె ప్రయాణం మహానటిగా శిఖరాగ్రానికి చేరింది. అయితే దక్షిణాదిని ఏలిన ఈ సుందరి, బాలీవుడ్?లో మాత్రం ఆశించిన స్థాయిలో బోణీ కొట్టలేకపో యింది. తన మొదటి హిందీ సినిమా బాక్సాఫీస్ వద్ద చేదు ఫలితాన్ని ఇచ్చినా, ఆమెలోని పట్టుదల, వృత్తి పట్ల ఉన్న నిబద్ధత చూసి బాలీవుడ్ మేకర్స్ ఫిదా అయ్యారు. తాజాగా ఈ ముద్దుగుమ్మ తలుపు ఒక బంపర్ ఆఫర్ తట్టింది. బాలీవుడ్ యంగ్ యాక్షన్ స్టార్ సరసన నటించే అవకాశం ఆమెను వెతుక్కుంటూ వచ్చింది. ఆ విశేషాలేంటో ఇప్పుడు వివరంగా తెలుసు కుందాం. ఆ నటి మరెవరో కాదు.. కీర్తి సురేష్. బాలీవుడ్ లో మరోసారి.కీర్తి సురేష్ తన మొదటి హిందీ సినిమాగా వరుణ్ ధావన్ సరసన 'బేబీ జాన్' లో నటించింది. దళపతి విజయ్ హిట్ మూవీ 'తేరి'కి రీమేక్?గా వచ్చిన ఈ సినిమాలో సమంత పోషించిన ఎమోషనల్ పాత్రను కీర్తి పోషించింది. అయితే తెలుగు, తమిళ భాషల్లో సంచలనం సృష్టించిన ఆ కథ బాలీవుడ్ ప్రేక్షకులను మెప్పించలేకపోయి ంది. దీంతో కీర్తి తొలి అడుగు సరిగ్గా పడలేదు. కానీ సినిమా ఫలితం ఎలా ఉన్నా, పెళ్లి చేసుకున్న కొద్దిరోజులకే బాధ్యతగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొని తన ప్రొఫెషనలిజం చాటుకుంది. ఆమె హీరోగా సినిమాలంటేనే ఒళ్లు గగుర్పొడిచే యాక్షన్ సీక్వెన్స్?లకు పెట్టింది పేరు. ఇప్పుడు ఆయన సరసన కీర్తి సురేష్ నటిస్తుండటంతో ఈ కాంబోపై ఆసక్తి పెరిగింది. విశేషం ఏమిటంటే, ఈ సినిమాలో 'తుపాకీ' ఫేమ్ విద్యుత్ జమ్వాల్ కూడా ఒక పవర్?ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారట. ఇద్దరు యాక్షన్ స్టార్లు ఉన్న సినిమాలో కీర్తి పాత్ర ఎంత బలంగా ఉంటుందోనని అభిమానులు చర్చించుకుంటున్నారు.పెళ్లి సినిమాలకు కాస్త విరామం ఇచ్చారు. కానీ ఇప్పుడు మళ్లీ ఫుల్ ఫామ్?లోకి వచ్చారు. తెలుగులో రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటిస్తున్న 'రౌడీ జనార్ధన' లో కీర్తి కీలక పాత్ర పోషిస్తోంది. దీనితో పాటు తన మొదటి వెబ్ సిరీస్ 'అక్క' కూడా విడుద లకు సిద్ధంగా ఉంది. తమిళం, మలయాళ భాషల్లో కూడా క్రేజీ ప్రాజెక ్టలతో కీర్తి బిజీగా గడుపుతోంది. దక్షిణాదిలో స్టార్ హీరోయిన్?గా తన సత్తా చాటిన కీర్తి సురేష్, ఈ రెండో ప్రయత్నంతోనైనా బాలీవుడ్ బాక్సా ఫీస్?ను కొల్లగొడుతుందో లేదో చూడాలి. టైగర్ ష్రాఫ్ లాంటి డైనమిక్ హీరోతో ఎలా ఉండబోతుందో అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు

# రవితేజ, కృష్ణవంశీ ఎందుకు మాట్లాడుకోరు



నటుడు శివాజీ రాజా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కీలక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా ఖడ్గం సినిమా షూటింగ్ అనుభవాలు, రవితేజ-కృష్ణవంశీ మధ్య విభేదాలు, అమృతం సీరియల్ నుంచి వైదొలగడం లాంటి అంశాలపై ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఖడ్గం సినిమాలోని ఒక ముఖ్యమైన సన్నివేశాన్ని గుర్తుచేసుకుంటూ.. తాను ఆ పాత్ర చేయడానికి మొదట నిరాకరించానని తెలిపారు. అయితే, దర్శకుడు కృష్ణవంశీ పట్టుబట్టడంతో ఆ పాత్రను అంగీకరించానని చెప్పారు. ఆ సన్నివేశం షూటింగ్ సమయంలో, ప్రకాష్ రాజ్, రవితేజ, శ్రీకాంత్?లతో కలిసి తాను నవ్వుతూ ఉండగా, కృష్ణవంశీ కోప్పడ్డారని వివరించారు. ఒకే షాట్లో షూటింగ్ పూర్తి చేశారని ఆయన తెలిపారు. ఈ సినిమా ద్వారా తనకు లభించిన గుర్తింపు కృష్ణవంశీకే దక్కుతుందని శివాజీ రాజా పేర్కొన్నారు. ఖడ్గం సినిమాలోని 'శాంతి శాంతి అని చెప్పి మమ్మల్ని ఆపుతున్నారు కానీ, రెండే రెండు నిమిషాలు ఆపి వదిలి చూడండి' అనే డైలాగ్ ఇప్పటికీ దేశవ్యాప్తంగా సర్జికల్ స్ట్రైక్స్ లాంటి సందర్భాల్లో చర్చనీయాంశమవుతుందని ఆయన గుర్తుచేశారు.రవితేజ, కృష్ణవంశీ ఎందుకు మాట్లాడుకోవడం లేదనే ప్రశ్నకు శివాజీ రాజా స్పందిస్తూ.. వారిద్దరూ తనకు మంచి స్నేహితులని, వారి మధ్య ఏం జరిగిందో తనకు తెలియదని చెప్పారు. ఉన్నట్లు మాట్లాడే తాను ఊహాగానాలతో సమాధానం చెప్పలేనని అన్నారు. అమృతం సీరియల్ నుంచి వైదొలగడానికి కారణాలు ఉన్నాయన్నారు. సీరియల్ హిట్ అయిన తర్వాత ఈగో సమస్యలు తలెత్తాయని పేర్కొన్నారు. ఒక హిట్ వచ్చినప్పుడు ఇది నా వల్ల అని అనుకోవడం వల్ల ఇలాంటి సమస్యలు వస్తాయని అభిప్రాయపడ్డారు. తాను డబ్బింగ్ చెప్పడం ఆలస్యమైందని, తనపై టీమ్ నుంచి ఒక ప్రమోషన్ విడుదలైందని తెలిపారు. అప్పటి వయస్సులో ఉన్న ఒత్తిడులు, సినిమా షూటింగ్ బిజీ షెడ్యూల్స్ వల్ల కొన్ని పొరపాట్లు జరిగి ఉండవచ్చని, అయితే తన తప్పు 1 శాతం కూడా లేదని ఆయన నొక్కి చెప్పారు. దర్శకుడు గంగరాజు, కెమెరామెన్ సెంథిల్, చంద్రశేఖర్ ఏలేటి లాంటి టీమ్ సభ్యుల పట్ల తనకు అపారమైన గౌరవం ఉందని తెలిపారు. తన ఇంప్రొవైజేషన్ వల్ల గంగరాజు నొచ్చుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని, ఆయన రచనలో ఆయన గొప్ప అయితే, తన ప్రొఫెషన్?లో తాను గొప్ప అని భావించానని చెప్పారు.

# నల్లరంగు డ్రెస్‌లో క్యూట్‌గా బేబమ్మ అందాలు అదరహో



ఒకప్పుడు వరసగా సినిమాలు చేస్తూ ఇండస్ట్రీలో తన హవా కొనసాగించిన బ్యూటీ ఇప్పుడు కేవలం సోషల్ మీడియాకే పరిమితం అయ్యింది. ఎప్పుడూ తన బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేస్తూ నెట్టింత తెగ సందడి చేస్తుంది. ఇంతకీ ఆ బ్యూటీ ఎవరు అనుకుంటున్నారా? మరి మీరు చూసెయ్యండి.అందాల ముద్దుగుమ్మ కృతి శెట్టి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఉప్పెన మూవీతో చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ ముద్దుగుమ్మ , బేబమ్మగా టాలీవుడ్ అభిమానుల మనసు దోచేసింది. మొదటి సినిమాతోనే ఈ బ్యూటీ ఇండస్ట్రీని షేక్ చేసింది.అందాల ముద్దుగుమ్మ కృతి శెట్టి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఉప్పెన మూవీతో చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ ముద్దుగుమ్మ , బేబమ్మగా టాలీవుడ్ అభిమానుల మనసు దోచేసింది. మొదటి సినిమాతోనే ఈ బ్యూటీ ఇండస్ట్రీని షేక్ చేసింది.తర్వాత చాలా సినిమాల్లో అవకాశాలు రావడంతో, కెరీర్ మొదట్లోనే వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోన యంగ్ బ్యూటీగా తెగ వైరల్ అయ్యింది. కానీ ఈ ముద్దుగుమ్మకు అదృష్టం కలిసి రాలేదనే చెప్పాలి. చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ అయ్యాయి. ఒక్కటో రెండో సినిమాలు మాత్రమే సో సోగా ఆడాయి.తర్వాత చాలా సినిమాల్లో అవకాశాలు రావడంతో, కెరీర్ మొదట్లోనే వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోన యంగ్ బ్యూటీగా తెగ వైరల్ అయ్యింది. కానీ ఈ ముద్దుగుమ్మకు అదృష్టం కలిసి రాలేదనే చెప్పాలి. చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ అయ్యాయి. ఒక్కటో రెండో సినిమాలు మాత్రమే సో సోగా ఆడాయి.దీంతో ఈ ముద్దుగుమ్మకు టాలీవుడ్?లో అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో కోలీవుడ్, మాలీవుడ్ చక్కెసింది. అక్కడ పలు సినిమాలు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక రీసెంట్గా ఈ బ్యూటీ మనమే అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది కానీ ఈ మూవీ డిజాస్టర్గా మిగిలింది.దీంతో ఈ ముద్దుగుమ్మకు టాలీవుడ్లో అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో కోలీవుడ్, మాలీవుడ్ చక్కెసింది. అక్కడ పలు సినిమాలు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక రీసెంట్?గా ఈ బ్యూటీ మనమే అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది కానీ ఈ మూవీ డిజాస్టర్గా మిగిలింది.ఇక సినిమాలు లేకపోయినప్పటికీ ఈ అమ్మడు సోషల్ మీడియాలో యాక్టివ్?గా ఉంటూ,తన అభిమానుల మనసు దోచేస్తోంది. ఎప్పటికప్పుడు తన క్యూట్, బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేస్తూ అభిమానులకు దగ్గరగా ఉంటుంది.ఇక సినిమాలు లేకపోయినప్పటికీ ఈ అమ్మడు సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ,తన అభిమానుల మనసు దోచేస్తోంది. ఎప్పటికప్పుడు తన క్యూట్, బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేస్తూ అభిమానులకు దగ్గరగా ఉంటుంది.తాజాగా ఈ ముద్దుగుమ్మ బ్లాక్ కలర్ చుడీదార్లో ఉన్న బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది. ఇవి అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. మరి మీరు కూడా ఆ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.తాజాగా ఈ ముద్దుగుమ్మ బ్లాక్ కలర్ చుడీదార్లో ఉన్న బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది. ఇవి తెగ ఆకట్టుకుంటున్నాయి. మరి మీరు కూడా ఆ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.

Printed by Published by Derangula Rani on behalf of Derangula Rani, printed at and published at 45-238/3, Srinivas Nagar, Jagathgirigutta, Qutubullapur editor Derangula Rani.VASISTA PRINTERS18-97, #306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, RANGAREDDY, TELANGANA - 500060 TGTEL/25/A4111